APTEL/25/A4660

# ఆంధ్ర జననాడు

తెలుగు దినపత్రిక

ఆంధ్ర జననాడు

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా, మండలాల వారిగా విలేఖర్లుగా పని చేయడానికి అనుభవం కలిగిన లేక కొత్తగా ఆసక్తి కలిగిన వారు

సంప్రదించండి

89195 17176

సంపుటి :01 సంచిక : 136 ఎడిటర్ : ఎం. ఎ. నవీన్ కుమార్ పేజీలు : 08, వెల. 1రూ/- మంగళవారం-26 - మే - 2026

Published From : 'Anantapuram, Kurnool ,VishakaPatanam, East Godavari, , , Guntur, Prakasam, Nellore, ,, Kadapa, THIRUPATHI

## ఎబోలా ముప్పు.. ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించిన కేంద్రం




**ఎబోలా ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.**

**ప్రస్తుత పరిస్థితిని సమీక్షించారు.**

ఢిల్లి : ఎబోలా వైరస్ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా తాజాగా ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఇక ఎబోలా ప్రభావిత ప్రాంతాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు సూచనలు చేసింది. జ్వరం, వాంతులు, అకారణ రక్తస్రావం, తలనొప్పి, వంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఎయిర్‌పోర్టు హెల్త్ ఆఫీసర్‌కు ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌కు ముందే వెల్లడించాలని స్పష్టం చేసింది. మిగతా..2లో

## సుప్రీంకోర్టులో నేషనల్ హైవేస్ అథారిటీకి గట్టి ఎదురుదెబ్బ!




**భూ వివాదంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (చీనాూ×)కు సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు.**

**తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 'స్టే' ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.**

న్యూఢిల్లీ, మే 25: భూ వివాదంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI)కు సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 'స్టే' ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భూములు కోల్పోయిన యజమానులు పెంచిన నష్ట పరిహారాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆర్డర్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ససేమిరా అంది. మిగతా..2లో

## నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి




- ప్రభుత్వం నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక మోసం చేసిన డీఎస్సీనా అని జగన్ ప్రశ్న
- పేపర్ లీక్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ ద్రోహం చేశారని మండిపాటు
- అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో చెప్పాలని డిమాండ్

## జెన్-జీ కలల సాకారం... సీఎం చంద్రబాబు సమక్షంలో మెటా,

# అమెజాన్‌తో ఒప్పందాలు

- ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్‌కు చేర్చేందుకు మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు
- రాష్ట్రవ్యాప్తంగా 38 కొత్త ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన
- రూ.200 కోట్లతో ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్, రూ.300 కోట్లతో సీఎం ఎంట్రప్రెన్యూర్ ప్రోగ్రామ్
- రాష్ట్రం నుంచి 100 యూనికార్న్ కంపెనీల ఏర్పాటు లక్ష్యమన్న సీఎం చంద్రబాబు
- స్టైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్ విధానంతో పరిశ్రమల ఏర్పాటును వేగవంతం చేస్తామన్న ప్రభుత్వం





అమరావతి : రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ఉత్పత్తులను అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మెటా, అమెజాన్, జోహో వంటి ప్రపంచ ప్రఖ్యాత టెక్నాలజీ దిగ్గజ సంస్థలతో ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎంఎస్ఎంఈడీసీ) ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో తయారైన ఉత్పత్తులకు ప్రపంచ విపణిలో మార్కెటింగ్, బ్రాండింగ్ కల్పించి, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. విజయవాడలో సోమవారం నిర్వహించిన "ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026"లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ఉత్పత్తులను ప్రపంచానికి పరిచయం చేయడమే మా ప్రభుత్వ నినాదం. 'విలేజ్ టు గ్లోబల్ మార్కెట్' అనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మెటా, అమెజాన్ వంటి సంస్థలతో కుదిరిన ఒప్పందాలు మిగతా..2లో

## గోదావరి పుష్కరాలపై

# రాజమండ్రిలో పవన్ సమీక్ష




- ★రూ. 8,600 కోట్ల పనులకు డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం
- ★గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై పవన్ కళ్యాణ్ అసంతృప్తి
- ★వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో ముఖ్యమంత్రికి వివరించాలని ఆదేశం

## పద్మ పురస్కారాల ప్రదానం- ధర్మేంద్ర తరపున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని




- పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్న మహిళా క్రికెటర్ హర్మన్ ప్రీత్ కౌర్
- దివంగత ధర్మేంద్రకు పద్మ విభూషణ్

ఢిల్లి : రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జూ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఇద్దరు పద్మవిభూషణ్, ఆరుగురు పద్మ భూషణ్, 58 మంది పద్మశ్రీ అవార్డులను

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా

# దోచుకుంటోంది

## ద్రవ్యోల్బణ మనిషి మోదీ

- ఇంధన ధరల పెంపుపై మండిపడిన కాంగ్రెస్
- ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోందన్న రాహుల్
- ఎక్స్ లో పోస్ట్ లు చేసిన కాంగ్రెస్ నాయకులు




ఢిల్లి : ఇంధన ధరల పెంపుపై కాంగ్రెస్ మండిపడింది. ఈ రోజువారీ దోపిడీ వల్ల ఎవరు లబ్ధి పొందుతున్నారని ప్రశ్నించింది. సామాన్య ప్రజల పొదుపును తగలబెట్టడానికి, మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లిందని విమర్శించింది. గత 10 రోజుల్లో ఇంధన ధరలను పెంచడం ఇది నాలుగోసారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశాన్ని దోచుకోవడం వల్ల రైతులు, చిన్న పరిశ్రమలు, సమాజంలోని ప్రతి వర్గం నష్టపోతున్నారని

## హైదరాబాద్ మెట్రోకు భారీ ఊరట..

# రూ.13,600 కోట్ల రుణాల రీఫైనాన్స్!

- ఐఆర్ఎఫ్‌సీతో రూ.13,600 కోట్ల భారీ డీల్
- 20 ఏళ్ల పాటు చెల్లింపుల వెసులుబాటు
- ప్రభుత్వానికే మెట్రో 100 శాతం వాటా
- నగరంలో మరింత పెరగనున్న మెట్రో విస్తరణ

హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్‌ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో



ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

### 20 ఏళ్ల పాటు ఊరట

ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది. మిగతా..2లో

## నీది మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు




- ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన హరీశ్ రావు
- రోహిణి కార్తె వచ్చినా ధాన్యం ఇప్పటికీ కళ్లాల్లోనే ఉందని ఆవేదన
- రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మందగించిందని, ఐకేపీ సెంటర్లలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్‌ను సందర్శించిన ఆయన, వరి ధాన్యాన్ని పరిశీలించి అక్కడి రైతుల సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై

## మహిళా శక్తి సూపర్ బజార్‌లు

# ఏర్పాటు చేస్తాం

- రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమం
- సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి అవుతుందని వెల్లడి

హైదరాబాద్: తెలంగాణలో మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం మహిళా వారోత్సవాలు ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 8 వేల ఇందిరా మహిళా శక్తి భవనాలకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళాశక్తి భవనాలకు ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. అన్ని కలెక్టరేట్‌లలో మహిళా సంఘాలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. నాణ్యమైన ఉత్పత్తులకు వాటిని చిరునామాగా మార్చండని పిలుపునిచ్చారు. గోడౌన్‌లకు స్థలాలు ఇస్తాం : ఆడబిడ్డల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్న రేవంత్ రెడ్డి మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. 29 నెలల్లో




మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకు రూ.10 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లించామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదని ఆరోపించారు. మహిళలను బస్సులకు యజమానులు చేశామని,

## కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో

# పాల్గొన్న కేటీఆర్..




- ★ఎస్ఐఆర్ పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చిన కేటీఆర్
- ★డూప్లికేట్ ఇళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- ★బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే నగరంలో 24 గంటల పాటు తాగునీరు ఇస్తామని

ఆంధ్ర జననాడు



మొదటి పేజి తరువాయి

## గోదావరి పుష్కరాలపై రాజమండ్రిలో పవన్ సమీక్ష

అమరావతి : రాజమండ్రి కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన 2027 గోదావరి పుష్కరాల సన్నద్ధత సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారుల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సుమారు 10 కోట్ల మంది భక్తులు వచ్చే ఈ మహత్తర ఆధ్యాత్మిక వేడుకకు ఇప్పటివరకు సరైన సన్నద్ధత కనిపించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.8,600 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన పనులకు ఇప్పటికీ డీపీఆర్‌లు సిద్ధం కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కాగితాలపై ప్రణాళికలు కాకుండా క్షేత్ర స్థాయిలో పనులు కనిపించాలని చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు ఎలా ఉన్నాయో సీఎం చంద్రబాబుకు వివరించాలని అధికారులను ఆదేశించారు. సరైన ప్రణాళిక లేకుండా ఒకే ఏడాదిలో 7 వేల పనులు హడావుడిగా చేస్తే నాణ్యత దెబ్బతింటుందని పవన్ హెచ్చరించారు. "పాడైపోయిన సిమెంట్‌తో పనులు చేసి ప్రమాదాలు జరిగితే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది, స్పష్టమైన డేటా లేకుండా అడిగితే కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వదు" అని స్పష్టం చేశారు. గత పుష్కరాల తొక్కిసలాట ఘటనలు పునరావృతం కాకుండా, ఆరు జిల్లాల్లోని 274 పంచాయతీల వరకు ఏర్పాట్లు విస్తరించాలని, గోదావరి కాలుష్య నివారణకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ అంశాన్ని త్వరలోనే కేబినెట్‌లో చర్చిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పుష్కరాల నిధుల సమీకరణలో పవన్ కల్యాణ్ ఆశాకిరణంలా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పద్మ పురస్కారాల ప్రదానం- ధర్మేంద్ర తరపున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని

రాష్ట్రపతి చేతులమీదుగా అందుకున్నారు. బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించగా, ఆయన భార్య హేమమాలినీ రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. కళల విభాగంలో ఎన్. రాజమ్ పద్మభూషణ్ పౌర పురస్కారాన్ని అందుకున్నారు. మహిళా క్రికెటర్ హర్మన్ ప్రీత్ కౌర్ పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్నారు.

## ఎబోలా ముప్పు.. ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించిన కేంద్రం

ఎబోలా కేసులు అధికంగా ఉన్న డీఆర్‌సీ, ఉగాండా, దక్షిణ సుడాన్‌కు వెళ్లవద్దని కేంద్రం ఇప్పటికే భారతీయులకు సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టుల్లో నిఘాను కట్టుదిట్టం చేశారు. లెబొరేటరీలు, క్వారంటైన్ వసతులను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు, ఆఫ్రికాలో ఇప్పటివరకూ 900లకు పైగా ఎబోలా అనుమానిత కేసులు వెలుగు చూశాయని డబ్ల్యూహెచ్ఓ తాజాగా వెల్లడించింది. 101 కేసుల్లో ఇప్పటికే వ్యాధి నిర్ధారణ అయ్యిందని వెల్లడించింది. ఇక యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ప్రకారం, ఎబోలా వ్యాప్తి ఎక్కువగా ఉన్న డీఆర్‌సీ దేశంలో 904 అనుమానిత కేసులు వెలుగులోకి రాగా 101 మంది రోగుల్లో ఎబోలా వ్యాధి నిర్ధారణ అయ్యింది. ఇప్పటికే 119 మంది ఎబోలా వల్లే మరణించినట్టు అనుమానాలు ఉన్నాయి. మరో 10 కేసుల్లో ఎబోలా వల్లే మరణాలు సంభించిందని కూడా పరీక్షల్లో తేలింది. మే 24 వరకూ ఉన్న వివరాల ప్రకారం, ఉగాండాలో 5 నిర్ధారిత కేసులు, ఒక ఎబోలా మరణం వెలుగులోకి వచ్చింది. ఆఫ్రికా దేశాల్లో జాతీయ స్థాయిలో ఎబోలా వ్యాప్తి చెందే రిస్క్ ఎక్కువగా ఉందని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ప్రపంచస్థాయి వ్యాప్తి ముప్పు కొంత తక్కువగా ఉందని పేర్కొంది.

## సుప్రీంకోర్టులో నేషనల్ హైవేస్ అథారిటీకి గట్టి ఎదురుదెబ్బ!

యాదాద్రి - వరంగల్ నేషనల్ హైవే భూసేకరణ వివాదంలో భూ యజమానులకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో హైకోర్టు ఆదేశాలు యథాతథంగా సుప్రీంకోర్టు ఉంచినట్లు అయింది. దాంతో రైతులకు భారీ ఉపశమనం కలిగినట్లు అయింది. అలాగే అధికారులు పెంచిన నష్టపరిహార మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని రైతులకు వెల్లడించింది. నగదు విత్‌డ్రా చేసుకుంటే తర్వాత రికవరీ కష్టమన్న ఎన్‌హెచ్ఏఐ వాదనను ఈ కేసు విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. కేవలం ఆర్థిక భారాన్ని సాకుగా చూపి భూ బాధితులకు అందాల్సిన న్యాయమైన పరిహారాన్ని ఆపలేరని స్పష్టం చేసింది. కోర్టు విధించిన షరతులకు లోబడి పెరిగిన పరిహారం మొత్తాన్ని తెలంగాణ భూయజమానులు విత్‌డ్రా చేసుకోనున్నారు.

## కూకట్‌పల్లి బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్..

హైదరాబాద్ : కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ జనరల్ బాడీ సమావేశంలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీలు నమోదు చేయిస్తున్న దొంగ, డూప్లికేట్ ఓట్ల పట్ల బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ఏ ఒక్క ఓటరును కోల్పోకుండా క్షేత్రస్థాయిలో పక్కాగా పనిచేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే హైదరాబాద్ నగరంలో ప్రతి ఇంటికీ 24 గంటల పాటు నిరంతరం తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో తెలంగాణకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని, అదే రీతిలో నగరానికి నిరంతర మంచి నీరు అందించేది కూడా కేసీఆరేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మార్కు పరిపాలనపై పూర్తి అవగాహన ఉండబట్టే, నగర ప్రజలు గత ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా ఇవ్వలేదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలను ఇప్పుడు కాంగ్రెస్ నేతలు ఓపెన్ చేస్తూ... తామే కట్టామంటూ అబద్ధాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో తాము కేవలం అభివృద్ధిపైనే దృష్టి పెట్టామని, అయితే ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తగిన ప్రాధాన్యత, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## హైదరాబాద్ మెట్రోకు భారీ ఊరట.. రూ.13,600 కోట్ల రుణాల రీఫైనాన్స్!

### ప్రభుత్వానికే 100 శాతం వాటా

ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

### కనెక్టివిటీ పెంచడమే లక్ష్యం

దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్‌లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రీఫైనాన్స్ ప్రక్రియ విజయవంతం కావడానికి సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్అండ్‌టీ, హెచ్ఎంఆర్ఎల్ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకే వైద్య కళాశాల నుంచి 8 మందికి పద్మశ్రీలు - జీఎంసీ అరుదైన రికార్డు

80 ఏళ్ల చరిత్రలో అపూర్వ రికార్డు - గుంటూరు వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల ఘనత

8 పద్మశ్రీ అవార్డులు - ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఒకే కుటుంబంలో ఇద్దరు ముగ్గురు ఐఏఎస్‌లు సాధించడం, ఒకే గ్రామం నుంచి వంద మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం చూస్తుంటాం. కానీ ఒకే వైద్య కళాశాలకు చెందిన ఎనిమిది మంది పూర్వ విద్యార్థులు దేశ నాలుగో అత్యున్నత పురస్కారం 'పద్మశ్రీ' అందుకోవడం అరుదైన విషయం. ఆ ఘనత గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల సొంతం చేసుకుంది. 80 ఏళ్ల చరిత్ర - మేధావులకు పుట్టినిల్లు: 1946లో ఏర్పాటైన గుంటూరు వైద్య విద్యాలయం గడిచిన 80 ఏళ్లలో అనేక మంది వైద్య, వైజ్ఞానిక నిపుణులను తీర్చిదిద్దింది. ఇక్కడ విద్యనభ్యసించిన వారు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో విశిష్ట సేవలు అందిస్తున్నారు. వీరిలో ఎనిమిది మంది పూర్వ విద్యార్థులు పద్మశ్రీ పురస్కారాలు పొంది కళాశాల కీర్తిని ఇనుమడింపజేశారు. వారు డా. సీఎం. హబీబుల్లా, డా. బీ. సోమరాజు, డా. జీఎన్. రావు, డా. వై. నాయుడమ్మ, డా. డీ. ప్రసాదరావు, డా. ఎల్ . నరేంద్రనాథ్, డా. ఎం. గోపీచంద్, డా. ఎ. గోపాలకృష్ణ గోఖలే ఉన్నారు.

పద్మశ్రీలు పొందిన ప్రముఖుల వివరాలు:

డా. సీఎం. హబీబుల్లా - గ్యాస్ట్రోఎంటరాలజీ, స్టెమ్‌సెల్ పరిశోధన: హైదరాబాద్‌లోని దెక్కన్ కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో లివర్ రీసెర్చ్ అండ్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ డైరెక్టర్‌గా, రాష్ట్ర వైద్య విద్య డైరెక్టర్‌గా సేవలందించారు. 1997లో నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఫెలోగా ఎంపికయ్యారు. అనేక పరిశోధన పత్రాలు ప్రచురించారు. 1997లో ఖ్వారిజ్మి ఇంటర్నేషనల్ అవార్డు, 2001లో పద్మశ్రీ పొందారు. 2010 జులై 10న కన్నుమూశారు. డా. బీ. సోమరాజు - కార్డియాలజీ: నిమ్స్‌లో కార్డియాలజీ విభాగాధిపతిగా, డీన్‌గా పనిచేశారు. కేర్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్. అనేక వైద్య పరిశోధనా వ్యాసాలు రాశారు. 1998లో డా. ఏపీజే. అబ్దుల్ కలామ్‌తో కలిసి తక్కువ ఖర్చుతో కూడిన కలాం-రాజు కరోనరీ స్టెంట్ ను అభివృద్ధి చేశారు. 2001లో పద్మశ్రీ అందుకున్నారు. డా. వై. నాయుడమ్మ - పీడియాట్రిక్ సర్జరీ: యార్లగడ్డ నాయుడమ్మ ప్రముఖ పసిపిల్లల శస్త్రచికిత్స నిపుణులు. గుంటూరు జనరల్ హాస్పిటల్‌లో పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతిగా పనిచేశారు. తల, ఛాతీ, ఉదరం, పెల్విస్ భాగాల్లో కలిసిన ఐదు జంటల సయామీస్ కవలలను విజయవంతంగా వేరు చేసిన ఏకైక భారతీయ వైద్యుడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పారు. 2016లో పద్మశ్రీ పొందారు.

## జెన్-జీ కలల సాకారం... సీఎం చంద్రబాబు సమక్షంలో మెటా, అమెజాన్‌తో ఒప్పందాలు

మొదటి పేజి తరువాయి

ఈ లక్ష్య సాధనకు మార్గం సుగమం చేస్తాయి. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ అందించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తాం" అని తెలిపారు. జెన్-జీ, జెన్-ఆల్ఫా తరం యువత కలలను సాకారం చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసిందని ఆయన ఉద్ఘాటించారు.

### కొత్త కార్యక్రమాలు, పార్కులకు శ్రీకారం

ఈ సమ్మిట్‌లో భాగంగా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఊతమిచ్చే పలు కీలక కార్యక్రమాలను సీఎం ప్రారంభించారు. రూ.200 కోట్ల వ్యయంతో "ఏపీ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్"ను, రూ.300 కోట్లతో "ఆంధ్రప్రదేశ్ చీఫ్ మినిస్టర్స్ ఎంట్రప్రెన్యూర్ ప్రోగ్రామ్" ను ప్రారంభించారు. వీటితో పాటు రాష్ట్రవ్యాప్తంగా 38 ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. "ప్రతీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఇప్పటికే 100 పార్కుల పనులు మొదలయ్యాయి. ఇవాళ మరో 38 పార్కులకు శంకుస్థాపన చేశాం. జూలై నాటికి మిగిలిన వాటిని కూడా పూర్తి చేసి, అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు" అని చంద్రబాబు అన్నారు. 'సైనింగ్-గ్రౌండింగ్-ఓపెనింగ్' తమ ప్రభుత్వ విధానమని, ఒప్పందాలు చేసుకోవడమే కాదు, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసి, పరిశ్రమలను ప్రారంభించే వరకు నిరంతరాయంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

### ఎంఎస్ఎంఈలకు అండగా ప్రభుత్వం

వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రంగం ఎంఎస్ఎంఈ అని, ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. "భారీ పరిశ్రమలు దేశానికి ప్రతిష్ఠ తెస్తే, ఎంఎస్ఎంఈలు లక్షలాది మందికి జీవనోపాధినిస్తాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.558 కోట్ల ప్రోత్సాహకాలను ఇప్పటికే అందించాం. ఏపీఐఐసీలో పరిశ్రమలు స్థాపించే ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు ఇస్తున్నాం. త్వరలో 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం" అని ప్రకటించారు.

### 100 యూనికార్న్ కంపెనీలే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తన ఆశయమని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "ఏపీ నుంచి 100 యూనికార్న్ కంపెనీలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తున్నాం. ప్రధాని మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' నినాదాన్ని నిజం చేసేలా తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించాం. విశాఖ, అమరావతి, తిరుపతిలను ఆర్థిక జోన్లుగా అభివృద్ధి చేస్తూ, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నాం," అని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డీప్ టెక్ స్టార్టప్‌ల కోసం రూ.20 కోట్ల కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసేందుకు సిడ్బీ (రా×ణదీ×)తో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అంతకుముందు, విజయవాడలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికను సీఎం ప్రారంభించారు. ఈ సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించి, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లు రూపొందించిన ఉత్పత్తులను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, టీజీ భరత్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు సహా పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను పదవి నుంచి తొలగించండి

మొదటి పేజి తరువాయి

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక నిరుద్యోగులను మోసం చేసిన దగా డీఎస్సీనా అని వైసీపీ అధినేత జగన్ నిలదీశారు. తమ హయాంలో ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి, కావాలనే ఆలస్యం చేస్తూ కొత్త నోటిఫికేషన్‌తో పబ్లిసిటీ చేసుకున్నారని విమర్శించారు. తీరా చూస్తే పేపర్లు లీక్ చేసి, డేటా డిలీట్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ అభ్యర్థులకు పెద్ద ద్రోహం చేశారని మండిపడ్డారు. ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఈ లీకులపై సీబీఐ చేత విచారణ జరిపించాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న ఒక ఎస్ సీఈఆర్టీ అవుట్



సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంకు ఎలా వచ్చిందో సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఆ వివరాలను డేటాబేస్ నుంచి ఎందుకు డిలీట్ చేశారో, మెరిట్ లిస్టులను ఎందుకు దాచారో, టాపర్ వివరాలను ఎందుకు తొలగించారో స్పష్టం చేయాలన్నారు. కేవలం సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మెసేజ్‌లు పంపి, కలెక్టర్ ఆఫీసుల్లో సెలక్షన్ లిస్టులు పెట్టకపోవడం వెనుక పెద్ద మతలబు ఉందన్నారు. డీఎస్సీలో 'స్పోర్ట్స్ కోటా' పోస్టులను ఒక్కొక్కటి రూ.15 లక్షలకు అధికార పార్టీ నాయకుడే ఇంటికి పిలిచి బేరసారాలు సాగించారని ఆరోపించారు. క్రీడా మైదానంలో అడుగుపెట్టని వారికి కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి ఉద్యోగాలు అమ్ముకున్నారని, ఇది రిక్రూట్‌మెంటా లేక వేలం పాటా అని ధ్వజమెత్తారు. టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారే డీఎస్సీ పరీక్షకూ కన్వీనర్‌గా ఉన్నప్పటికీ... ఉన్నపళంగా ఆయన్ను తొలగించి జాయింట్ డైరెక్టర్‌ను కన్వీనర్‌గా ఎందుకు మార్చాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ మెగా అవినీతిపై చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే లోకేష్‌ను పదవి నుంచి తప్పించి, సీబీఐ దర్యాప్తు కోరి ప్రతిభ గల అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తాం

మొదటి పేజి తరువాయి

అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, బ్యాంక్ లోన్ల చెల్లింపులో నిర్మల్ జిల్లా మహిళా సంఘాలు మొదటి స్థానంలో ఉన్నాయని ప్రత్యేకంగా అభినందించారు. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని, మహిళా సంఘాల ఉత్పత్తుల కోసం గోడౌన్‌లకు స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళ దగ్గర నుంచే మిల్లర్లు వడ్లు తీసుకెళ్లేలా ప్రణాళికలు చేస్తున్నామని వెల్లడించారు. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటేనే : మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారు. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టాలని కోరారు. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండని తెలిపారు. సొంత చెల్లినే ఇంట్లో నుంచి వెళ్లగొడుతున్నారని, తాము మహిళలను ఆడపడుచుగా భావించి చీరలు పంచుతున్నామని, ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ప్రజా ప్రభుత్వం కలకాలం ఉంటుందని వివరించారు. మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన : రాష్ట్రవ్యాప్తంగా 8వేల మహిళ సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమాన్ని సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వర్చువల్‌గాస్వయం సహాయక సంఘాల మహిళలు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. "మహిళా సంఘాలు ఉత్పత్తుల గోడౌన్‌లకు స్థలాలు ఇస్తాం. బ్యాంక్ నుంచి రుణాలు ఇప్పించి మహిళలతో రైస్ మిల్లులు పెట్టించే బాధ్యత తీసుకుంటాం. మహిళా సంఘాలు రైస్ మిల్లులు, గౌడౌన్లు పెట్టుకోవడానికి ప్రభుత్వం సహకారం అందిస్తుంది. దళారులు, వ్యాపారులు రైతులను మోసం చేస్తున్నారని గుర్తించి ఇకపై మహిళా సంఘాల వద్దే వడ్లు భద్రపరుస్తారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడం కొంతమందికి నచ్చలేదు. మహిళలను బస్సులకు యజమానులు చేశాం. అంబానీ, అదానీ చేసే పెట్రోల్ వ్యాపారం మహిళలు కూడా చేయాలనే బంక్‌లు పెట్టించాం. మహిళా సంఘాలకు



వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లు ఏర్పాటు చేస్తాం. మహిళా శక్తి సూపర్ బజార్‌లో మహిళలు పెట్టుబడి పెట్టండి. నాణ్యమైన ఉత్పత్తులకు మహిళా శక్తి సూపర్ బజార్‌లు చిరునామాగా మార్చండి. ఆడబిడ్డల ఆశీర్వాదం ఉంటే ఈ ప్రభుత్వం కలకాలం ఉంటుంది"

## నీది మిషన్ మోడ్ కాదు.. కమీషన్ మోడ్: రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు

మొదటి పేజి తరువాయి



ఆయన ఘాటు విమర్శలు చేశారు. రైతులకు సాగునీరు, కరెంట్, యూరియా అందించడం దగ్గరి నుంచి పండిన పంటను సేకరించే వరకు ప్రభుత్వం ప్రతి దశలోనూ పూర్తిగా ఫెయిల్ అయ్యిందని హరీశ్ రావు విమర్శించారు. రోహిణి కార్తె ప్రవేశించినా సరే, ఇప్పటికీ ధాన్యం కళ్లాల్లోనే ఉండిపోవడం, రైతులు ఎండనక వాననక అరిగోస పడటం రాష్ట్ర చరిత్రలో ముందెన్నడూ చూడలేదన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "మొన్నేమో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని చెప్పి, ఇప్పుడు కేవలం 70 లక్షల మెట్రిక్ టన్నులే కొంటాం అనడం ఎంతవరకు సబబు? రాష్ట్రంలో కోటి మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే.. మిగిలిన 30 లక్షల టన్నుల ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలి?" అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం ఆపి, వారి మెడలు వంచైనా సరే ధాన్యం సేకరించాలని డిమాండ్ చేశారు. "తాలు పెడితే తోలు తీస్తా" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలుకుతున్నారని, కానీ క్షేత్రస్థాయిలో సిద్దిపేట నియోజకవర్గంలోనే క్వింటాల్‌కు ఏకంగా 5 కిలోల చొప్పున తరుగు తీస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని హరీశ్ రావు ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటివరకు కేవలం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని, ఈ జాప్యం వల్ల వరి కుప్పలపైనే గుండెలు బాదుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. ధాన్యాన్ని 'మిషన్ మోడ్'లో కొంటున్నామనే సీఎం వ్యాఖ్యలను తిప్పికొడుతూ.. ఇది మిషన్ మోడ్ కాదు, పూర్తిగా 'కమీషన్ మోడ్' అని ఆరోపించారు. నిన్న జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ధాన్యం కొనుగోలుపై స్పష్టమైన నిర్ణయం వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే మిగిలిందన్నారు. 45 రోజుల్లో రైతుబంధు నిధులు వేస్తామని దేవుడి మీద ఒట్టు వేసి, 60 రోజులు గడిచినా వేయకుండా మాట తప్పారని, రేవంత్ రెడ్డి కేవలం ఒక "పేపర్ టైగర్" మాత్రమేనని విమర్శించారు. ముఖ్యమంత్రి తన ఢిల్లీ ట్రిప్పులను పక్కనబెట్టి, కళ్లాల్లో ఉన్న వడ్లను తరలించడానికి లారీల ట్రిప్పులను పెంచాలని హితవు పలికారు. రాజకీయ విమర్శలు పక్కనబెట్టి రైతుల సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గాలు చూపాలని హరీశ్ రావు హెచ్చరించారు. ఒకటి రెండు రోజుల్లో కొనుగోళ్లలో మార్పు రాకపోతే, స్వయంగా తానే సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట నిరవధిక ధర్నాకు దిగుతానని స్పష్టం చేశారు. అలాగే వేలాది మంది రైతులతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్లను దిగ్బంధిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక జారీ చేశారు.

## ప్రభుత్వం పౌరుల జేబులను నిశ్శబ్దంగా దోచుకుంటోంది

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం పౌరుల జేబులను "నిశ్శబ్దంగా దోచుకుంటోంది" కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఎన్నికల సమయంలో ఇంధన ధరలను అదుపులో ఉంచినప్పటికీ, ఇప్పుడు వాటిని విడతల వారీగా పెంచుతున్నారని, ఇకపై అవి మరింత పెరుగుతూనే ఉంటాయని ఆయన ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని 'ద్రవ్యోల్బణ మనిషి మోదీ' అని అభివర్ణిస్తూ, రానున్న 'ఆర్థిక తుపాను' గురించి తాను గతంలోనే హెచ్చరించానని, అయితే ఆ సమయంలో ప్రధానమంత్రి ఎన్నికల ప్రచారంపైనే దృష్టి సారించారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా ఈ పెరుగుదల ధోరణి ఇలాగే కొనసాగుతుందని రాహుల్ గాంధీ అన్నారు. "ద్రవ్యోల్బణ సూత్రధారి మోదీ మళ్లీ ఆయన పనితనం చూపించారు. మీ జేబును నిశ్శబ్దంగా దోచుకునేలా పెట్రోల్, డీజిల్ ధరలను విడతల వారీగా పెంచుతున్నారు. కానీ మోదీ ఆ సమయంలో ఎన్నికలతో బిజీగా ఉన్నారు. ఎన్నికలు ముగియగానే, పెట్రోల్-డీజిల్ ధరను రూ.8 పెంచారు. ఈ పెరుగుదల ఇలాగే కొనసాగుతుంది. ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేయడం, మిగతా సమయంలో ప్రజల జేబులకు చిల్లు పెట్టడమే ద్రవ్యోల్బణ మానవుడు మోదీ చేసే ఏకైక పని"

**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకుడు**

### 'ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదు'

ఇంధన ధరల పెరుగుదలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కూడా స్పందించారు. ఇంధన దోపిడీ ఇంకా ముగియలేదని ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 2004, 2014 మధ్య యూపీఏ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు 175.34 శాతం





పెరిగాయని ఖర్గే వెల్లడించారు. కానీ 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41 మాత్రమే అన్నారు. అదే మోదీ ప్రభుత్వ హయాంలో అంతర్జాతీయ చమురు ధరలు, ఒక్క సెంట్ కూడా పెరగలేదన్నారు. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం 2014 నుంచి ఇప్పటి వరకు పెట్రోల్ ధరను 43.01 శాతం పెంచిందన్నారు.

### 67.87 శాతానికి పెరుగుదల

డీజిల్ ధరలను లీటరుకు 56.71 నుంచి 95.20 రూపాయలకు పెంచిందని ఖర్గే విమర్శించారు. ఇది 67.87 శాతం పెరుగుదల అని ఖర్గే చెప్పారు. మోదీ ప్రభుత్వం గత 12 ఏళ్లలో ప్రజల నుంచి 43 లక్షల కోట్లను లూటీ చేసిందని అయన దుయ్యబట్టారు. అంటే రోజూ 1,000 కోట్ల రూపాయల చొప్పున దోపిడీ చేసిందని ఆరోపించారు. ప్రజల కంటే లాభాలకే ప్రాధాన్యత ఇవ్వడం బీజేపీ డీఎన్ఏలోనే ఉందని విమర్శించారు. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌పై మరో దెబ్బ లాంటిదని పేర్కొన్నారు. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ వల్ల నష్టపోతోందని ఖర్గే పేర్కొన్నారు. "గత 12 ఏళ్లలో ప్రభుత్వం రూ. 42 లక్షల కోట్లు దోచుకుంది. ఇది రోజుకు దాదాపు రూ.1,000కి సమానం. ప్రతి ఇంధన ధరల పెంపు గృహ బడ్జెట్‌లకు మరో దెబ్బ. ఇది ఆర్థిక వ్యవస్థలోని ప్రతి అంశంపై ప్రభావాన్ని చూపుతుంది. రైతుల నుంచి ఎంఎస్ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తుంది" అని ఖర్గే అన్నారు.

# సంపాదకీయం

## ప్రతి కథా ఏకలవ్యుడి బొటన వేలే!

'ఎస్టీ కాలనీ' అని పిలవబడే ఒక ఎరుకుల సమూహాన్ని 'ఏకలవ్య కాలనీ'గా పిలుచుకోవడం వెనుక ఆ ఊరి యువత ఆలోచన బైటి నుంచి చూస్తే సాధారణమైనదిగా కనపడవచ్చు. కానీ పలమనేరు బాలాజి 'ఏకలవ్య కాలనీ ఎరుకల జీవనగాథలు' పుస్తకం చదివినాక ఆలోచిస్తే ఆ ప్రయత్నం మామూలుది కాదు అనిపిస్తుంది. స్వతంత్ర భారత దేశంలో మూలవాసులైన గిరిజనులపై వారి వారి జీవన విధానాల ఆధారంగా రాజ్యం రాసిన నెగెటివ్ హిస్టరీని రీరైట్ చెయ్యాల్సిన అవసరాన్ని స్పష్టం చేస్తాయి ఈ పుస్తకంలోని కథలు. అడవి తీరప్రాంతాన, వ్యవసాయ ప్రధానంగా జీవనం సాగిస్తున్న ఒక ఆదిమ సమాజం దొంగలుగా చిత్రించబడటం ఒక కుట్ర. ఒక సమూహాన్నే వెలి వేయడం, నిర్లక్ష్యంగా పక్కన పెట్టడం ఒక వ్యూహం. అందులో భాగంగానే పాలకుల తీరు, ఇతర సమాజాల అణచివేత ఒక పథకం ప్రకారం జరుగు తున్నదని మనకు అర్థం చేయిస్తుంది ఈ పుస్తకం. ఈ కథల్లో ఒక కాలేజీ కుర్రాడు కొత్త ఫోను పట్టుకుని కాలేజీకి వెళ్తే "యాడ కొట్టుకొస్తివిరా ఇంత కొత్త ఫోను" అని ప్రశ్నిస్తుంది ఇతర సమాజం. అదే కథలో మరోచోట "మీకే మప్పా, మీరు దేవుడి బిడ్డలు. రిజర్వేషన్లున్నాయి" ఎత్తి పొడుస్తుంది. మరి స్వతంత్ర స్వర్ణోత్సవ సమయానికి ఈ పాత్ర తండ్రి ఎలా జీవించి వుంటాడు? ఎన్ని అవమానాల్ని ఎదుర్కొని వుండివుంటాడు? ఆ ముందు తరం ఏ మానసిక వేదనని మోస్తూ దాన్ని నేటి తరానికి వారసత్వంగా ఇచ్చి వుంటుంది? "అభివృద్ధి, మార్పు, సమానత్వం అనేవి రావడానికి ఇంకా ఎన్నేళ్ళు వెయిట్ చెయ్యాలి సార్?" అని మరో చోట ప్రశ్నిస్తుంది ఇదే కథలో మరో పాత్ర. ఈ మాటలో వెయిటింగ్ పట్ల అసహనం కనిపిస్తుంది. ఇది తరాల నిరీక్షణ. ఈ పుస్తకంలో ఒక చోట ఆ ఎస్టీ కాలనీలో ఒక దృశ్యం పాఠకుడికి ఇలా ఎదురవుతుంది: "గుడి పక్కనే ఒక మొండి గోడల ఇల్లు... తలుపు సగం ఊడిపోయి, ఎప్పుడూ మూయాల్సిన అవసరమే లేనట్టు. బయటే నులక మంచం పైన ఒక సగం మనిషి కూర్చునో లేదా పడుకునో ఉంటాడు. పగల్లో కానీ, రాత్రుల్లో కానీ అతడు నిద్రలోకి వెళ్ళి వస్తుంటాడు. మెలకువలో కూర్చుని గుడ్డ పేలికలతో తాడు పేనడమో, వెదురు దబ్బల్తో తట్టో, బుట్టో, చాటో అల్లడమో చేస్తుంటాడు. రాత్రని, పగలని అతడికి స్పృహ ఉండదు. వానా, చలి, ఎండా ఏ తేడా తెలీదు. అతడి లోకం అతడిదే." ఈ వర్ణనతో అక్కడి దృశ్యం క్రమక్రమంగా మనకు స్పష్టమవుతూ కనిపిస్తూ వుంటుంది. అక్కడి మనుషుల జీవన విధానం, అక్కడి పరిస్థితులూ ఒక్కొక్కటిగా మనకు అర్థమవుతూ వుంటాయి. ఇందులో ఆ "సగం మనిషి"ని మనకు చెప్పడానికి రచయిత అక్కడి మైన్యూట్ ఇష్యూస్‌ని కథలోకి తీసుకురావడాన్ని అభినందించకుండా వుండలేం. ఇలా చెప్పాలంటే ఆ రచయిత కచ్చితంగా ఆ కాలనీలో నివసించే వ్యక్తే అయి వుండాలి. లేదా అక్కడ జీవితాలతో ప్రత్యక్ష అనుబంధాలను కలిగి వుండాలి. లేకపోతే ఈ విధమైన నెరేషన్ వీలుకాదు. ఇందులో ఒక పాత్ర మనతో చెప్తుంది: "ఒకరి బాధలు ఒకురికి చెప్పుకోవల్లంటే ఒకరి కష్టానికి ఒకురు రావల్లంటే అంతా ఒక్కచోట వుంటే మంచిది కదా వదినా" అని. ఎవరి బతుకు బాధల్లో వాళ్ళు ఎవరికి వారై వేరై పలుచోట్లకు పోతుంటే, ఎదురైన పీడనని ఎదుర్కోవడం సాధ్యం కాదనే స్పృహ అంతర్లీనంగా ధ్వనిస్తుందీ మాటల్లో. "పందుల్ని మేపినా, గాడిదల పైన ఉప్పు అమ్మినా, తట్టా బుట్టా అమ్మినా, యెర్రమన్ను, ముగ్గుపిండి అమ్మినా మనల్ని అడిగేవోడు లేదు. మన కాళ్ళపైన మనం నిలబడి మన కష్టం తింటూ ఉండామే కానీ ఉన్నప్పుడు తిని, లేనప్పుడు పస్తుయినా వుండామే కానీ ఏ పొద్దూ ఎవరి సొత్తుకు అయినా పోతాండామా," అని అదే పాత్ర చెప్తూన్నపుడు మనకి ఆ మనుషుల బతుకు చిత్రాలు కనిపిస్తాయి. వృత్తులు స్పష్టమవుతాయి. కష్టాలు, కన్నీళ్ళు, బాధలు, బరువులూ అర్థమవుతాయి. "ఇప్పుడు వాళ్ళందరూ ముసలి వాళ్ళయిపోయారు, వాళ్ళను కదిలిస్తే చాలు కన్నీళ్ళు జలజలా నేల రాల్తాయి. బతుకుదారులు వేరైనా వాల్లందరివీ కంటికి కడవెడు కన్నీళ్ళు నింపుకున్న కతలే" అని రచయితే ఒక చోట అంటాడు. అతని మాటల్లో ఆ నేలరాలిన కన్నీళ్ళని రికార్డు చెయ్యాలనే తపన కనిపిస్తుంది. ఈ వ్యథలు బయటి ప్రపంచానికి తెలియచెప్పాలన్న సంకల్పం కనిపిస్తుంది. ఇదా మన భారతం అని ఎవరినో ప్రశ్నిస్తున్నట్టనిపిస్తుంది. 'ఏకలవ్య కాలనీ' సంపుటిలోని కథలన్నీ ఒక ప్రశ్నతో ముగుస్తాయి. ముగిసిన తరవాత పాఠకునిలో ఒక అలజడికి, ఆలోచనకి కారణమవుతాయి. ఈ ప్రశ్నలన్నీ పాఠకుడిలో ఒక మెలకువని కలిగిస్తాయి. అంటే కథ ముగిసిన తరువాత మథనం ప్రారంభమవుతుంది. అదే కదా సాహిత్యం అంతిమ లక్ష్యం. ఆ పని సులభంగా చేస్తాయీ కథలు. ఇదంతా ఎందుకు చెప్పాల్సొన్నదంటే: ఇవన్నీ ఎరుకల కథలు. ఇంతదాకా ఎవరూ తడమనివి. తడిమినా ఇంత లోతుల్లోంచి చెప్పినవి కాదు. పలమనేరు బాలాజీ ఇప్పటికే కథకునిగా, కవిగా అందరికీ పరిచయమైనవారు. నా అంచనా తప్పు కాకపోతే ఆయన ఇంతకుముందు రాసిన పలు కథాకవిత్వాలకూ, ఈ పుస్తకానికీ స్పష్టమైన తేడా వుంది. అది అస్తిత్వ పరామర్శ. నా ఉద్దేశ్యం వాటిల్లో ఈ స్పృహ లేదని కాదు. ఇందులో బలంగా వున్నదని. ఇన్నాళ్ళూ వివక్ష, అణచివేత, పీడనలు దళితజీవితాల్లో మాత్రమే ఉన్నాయ నుకునేది సమాజం. అంటరానితనం ఒక్క దళితులకు మాత్రమే ఎదురయ్యేది అనే అవగాహన వుండేది. కానీ అంటరానితనం గిరిజన కులాల్లో కూడా ఒక ముల్లులా గుచ్చుకుంటున్నదన్న వాస్తవాన్ని చెప్పే ప్రయత్నం చేసాయి ఈ కథలు. నొప్పిని భరిస్తున్న కమ్యునిటీస్ లోంచి ప్రశ్నించడం మొదలయ్యింది అని ప్రకటిస్తున్నాయి ఈ కథలు. ఈ కథల్లో ఒక పాత్ర అంటుంది: "ఈ దేశానికి ఒక్క అంబేద్కర్ చాలడు. ఇంటికొక్క అంబేద్కర్ రావల్ల" అని. ఎనభైయ్యేళ్ళ ఆ పాత్ర అంబేద్కర్‌ని అణువణువునా జీర్ణించుకున్న ఉడుకోడు పాత్ర. "ఎరికిలోడు సేద్యం ఒక్కటే నేర్చుకుంటే సాలదు మామా, పోరాటం

# ఎరువుల గుమ్మరింత... చేస్తున్న చేటెంతో!



యుద్ధాలు, ఇతర అంతర్జాతీయ పరిణామాలతో ఆర్థిక వ్యవస్థకు ఎదురవుతున్న సవాళ్లను ప్రధాని మోదీ ఇటీవల ప్రస్తావించారు. విదేశ మారకద్రవ్యాన్ని ఆదా చేసుకోవాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. ఆ క్రమంలోనే ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని మోదీ పిలుపిచ్చారు. రసాయన ఎరువులను విచ్చలవిడిగా వాడుతుండటం వల్ల భూసారం తగ్గుతోంది. కాబట్టి ఎరువుల వాడకంలో పొదుపు, స్వయంసమృద్ధికి ఊపునివ్వడమే కాకుండా నేల ఆరోగ్యానికీ మేలుచేస్తుంది. మన సాగు రంగంలో ఏటా దాదాపు 3.3 కోట్ల టన్నుల ఎన్.పి.కె.(నత్రజని, ఫాస్ఫరస్, పొటాసియం) ఎరువులను వాడుతున్నారు. ఆహార భద్రతను సాధించడానికి ఇది కీలకమే అయినప్పటికీ, ఎరువుల దిగుమతి లేనిదే సేద్యం ముందుకుసాగని స్థితి ఏర్పడింది. దాదాపు 85-90 శాతం ఫాస్ఫేటిక్ ఎరువులు(డీఏపీ), వంద శాతం పొటాసిక్ ఎరువులను(ఎంవోపీ) మనం దిగుమతి చేసుకుంటున్నాం. అంతర్జాతీయంగా ఈ ఎరువుల ధరలు పెరిగినా, భౌగోళిక రాజకీయ అస్థిరతలు తలెత్తినా, ప్రపంచ సరఫరా గొలుసుల్లో అంతరాయాలు ఏర్పడినా భారత్‌కు కష్టాలు తప్పడం లేదు. ఎరువుల సబ్సిడీ భారమూ పెరిగిపోతోంది. ఇది ఇటీవల సంవత్సరాల్లో ఏటా రూ.1.75 లక్షల కోట్ల నుంచి రూ.2.25 లక్షల కోట్ల వరకు ఉంటోంది. ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని, సాగుదారుల్లో అనిశ్చితిని తప్పించాలంటే దిగుమతులపై ఆధారపడాల్సిన అగత్యాన్ని తగ్గించుకోవాలి.

అధిక వినియోగం... అల్ప ప్రతిఫలం!

భారతదేశ నత్రజని వినియోగ సామర్థ్యం కేవలం 30-35 శాతం. అంటే వాడిన నత్రజనిలో సగానికి పైగా భూమిలోకి ఇంకిపోవడం, గాలిలో కలవడం లేదా కొట్టుకుపోవడం ద్వారా వృథా అవుతోంది. అదే అభివృద్ధి చెందిన దేశాల వ్యవసాయ వ్యవస్థలు 50-60 శాతం సామర్థ్యాన్ని సాధిస్తున్నాయి. ఎన్.పి.కె. ఎరువుల వినియోగ నిష్పత్తి 4:2:1గా ఉండాలి. కానీ క్షేత్రస్థాయిలో ఇది 6.7:2.4:1గా ఉంటోంది. అంటే నత్రజని వినియోగం చాలా ఎక్కువగా ఉందన్నమాట! ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో- ముఖ్యంగా వరి, పత్తి సాగులో ఈ అసమతుల్యత అధికంగా ఉంది. దీనివల్ల ఎరువుల వాడకం పెరిగినా దిగుబడులు ఆ స్థాయిలో రావట్లేదు; ఖర్చులు మాత్రం పెరిగి, నేల ఆరోగ్యం దెబ్బతిని, దీర్ఘకాలంలో ఉత్పాదకత తగ్గుతోంది. ఈ సమస్యలను అధునాతన సాంకేతికతలతో అధిగమించవచ్చు. కృత్రిమ మేధ(ఏఐ) నేల ఆరోగ్య సమాచారాన్నీ, వాతావరణ పరిస్థితులు, పంట అవసరాలను సమన్వయం చేసి తగిన సూచనలను అందిస్తుంది. దిగుబడులపై ప్రభావం పడకుండా ఎరువుల వాడకాన్ని 15-25 శాతం తగ్గించడానికి తోడ్పడుతుంది. సెన్సర్ ఆధారిత నీటిపారుదలను చేపడితే పోషక గ్రహణ సామర్థ్యం 20-30 శాతం మెరుగవుతుంది. డ్రోన్ల వినియోగం రసాయనాల వాడకాన్ని 20-30 శాతం తగ్గించగలదు. వేపపూత పూసిన యూరియా- నత్రజని ఎరువుల సామర్థ్యాన్ని 8-10 శాతం పెంచగలదని ఇప్పటికే నిరూపితమైంది. ఎరువులను కచ్చితత్వంతో వాడితే మంచి ఫలితాలను సాధించవచ్చు.

భారతీయ నేలల్లో 60శాతానికి పైగా ఏదో ఒక ముఖ్యమైన పోషక లోపాన్ని కలిగి ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో 30-50 శాతం నేలల్లో జింక్ వంటి సూక్ష్మపోషక లోపాలు కనపడుతున్నాయి. నిరంతరం ఒకే రకమైన పంటలు వేయడం వల్ల సేంద్రియ కర్బన స్థాయిలు తగ్గిపోయాయి. దీనివల్ల నేలలు ఎరువులకు స్పందించడం తగ్గింది. రసాయన ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులు, పంట వ్యర్థాలు, కంపోస్ట్, జీవ ఎరువులను కలిపి వాడటం ద్వారా నేల సారాన్ని పునరుద్ధరించవచ్చు. భారతదేశం ఏటా 50 కోట్ల టన్నుల వ్యవసాయ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోంది. వీటిని కంపోస్ట్‌గా మార్చడం ద్వారా ఎరువుల డిమాండ్‌ను తగ్గించి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చు.

స్మార్ట్ ప్రోత్సాహకాల వైపు...

తెలుగు రాష్ట్రాలు వరి, పత్తి, మొక్కజొన్న వంటి పంటల్లో దేశంలోనే అత్యధికంగా ఎరువులను వాడుతున్నాయి. నంద్యాల, పల్నాడు, బాపట్ల, అనంతపురం, గుంటూరు, నెల్లూరు వంటివి అత్యధికంగా డీఏపీ ఎరువులను వినియోగించే జిల్లాల జాబితాలో ఉన్నాయి. ఇక్కడ వినియోగం ఎంత ఎక్కువగా ఉందో, సామర్థ్యాన్ని మెరుగుపరిచే అవకాశమూ అంతే ఎక్కువగా ఉంది. ఎరువుల వాడకంలో పది శాతం సామర్థ్యం పెరిగినా, లక్షల టన్నుల వినియోగం తగ్గి, వందల కోట్ల రూపాయల పెట్టుబడి ఖర్చు ఆదా అవుతుంది. ఇది నేరుగా రైతు లాభదాయకతను పెంచుతుంది. తెలుగు రాష్ట్రాలకు ఉన్న బలమైన సాగునీటి మౌలిక సదుపాయాలు, కేవీకేలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాల విస్తరణ నెట్‌వర్క్, డిజిటల్ వ్యవసాయ వేదికలు ఈ మార్పు సాధనకు తోడ్పడగలవు. ఇది ఆర్థికంగానే కాకుండా భూగర్భ జలాల కాలుష్యాన్ని, కర్బన ఉద్గారాలను తగ్గించి పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. ప్రస్తుత సబ్సిడీ విధానం ఎరువుల లభ్యతను పెంచినప్పటికీ, యూరియా ధర తక్కువగా ఉండటం వల్ల దాని వినియోగం ఎక్కువవుతోంది. అంటే ఎరువుల అసమతుల్య వాడకం పెరుగుతోంది. తదుపరి సంస్కరణలు గంపగుత్తగా సబ్సిడీ ఇచ్చే విధానం నుంచి ఫలితాల ఆధారంగా ప్రోత్సాహకాలను ఇవ్వడం వైపు మళ్లాలి. సరైన ఎన్.పి.కె. నిష్పత్తిని పాటిస్తేనే సబ్సిడీ ప్రయోజనాలను అందించాలి. భూసార సెన్సర్లు, డ్రోన్లు, ఏఐ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగం కోసం చిన్న, సన్నకారు రైతులకు రాయితీలు లేదా రుణ సదుపాయం కల్పించాలి. నేల ఆరోగ్య కార్డుల సమాచారాన్ని నిరంతరం అప్‌డేట్ చేస్తూ, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లతో అనుసంధానించాలి. పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహిస్తే సహజంగానే నేల సారం పెరుగుతుంది. ఎరువులను సమర్థంగా ఉపయోగించడం ద్వారా దిగుమతులపై ఆధారపడటం తగ్గించుకోవాలి. భవిష్యత్తు వ్యవసాయం ఎంత మొత్తంలో ఎరువులు వాడామన్న దానిపై కాకుండా, ఎంతమేరకు సరైన నిర్ణయం తీసుకున్నామన్న దానిపై ఆధారపడి ఉంటుంది. అధిక పెట్టుబడుల నుంచి పోషకాలను వివేకంగా వాడటం వైపు రైతాంగం మళ్లాలి. తద్వారా తక్కువ ఖర్చుతో అధిక ఉత్పాదకత సాధించాలి.

# కొత్త పుంతలు తొక్కుతూ... నా అడుగులటువైపే




సాధారణంగా ఎటు వెళ్తున్నారని అడుగుతాము అటు వైపే అనగానే అందరి మదిలో మంచి వైపు ప్రయాణము అనే ఆలోచన వస్తుంది. మానవుడు మంచికై నడుము బిగించాలి అప్పుడే సన్మార్గములో ముందుకు వెళుతూ ప్రశాంతమైన జీవనం సాగించవచ్చు అనే కోణంలోనే ప్రముఖ కవి డాక్టర్ కొరుప్రోలు హరనాథ్ రచించిన "నా అడుగులటువైపే" అంటూ కవిత సంపుటి సమాజ ప్రయోగ శాలలో నిఘంటువుగా పొందుపరిచారు. దఈ పుస్తకంలోకి వెళ్లినట్లయితే జీవిత సారంలో మనిషి ఎప్పుడు ఒంటరివాడే నిత్య సత్య అన్వేషని చెప్పారు. బతుకు పోరులో నేలకు ఒరిగిన బాటసారులపై కుటుంబం పడే వేదన గుర్తుకు చేశారు. అలాంటి విషాద ఘటనలు రాకూడదు అంటారు. మనిషి అవార్డు రివార్డుల కోసం కాకుండా దేశం కోసం పోరాడమంటారు. 'మానవత్వం పరిమళించే దిశగా సమాజ గమనం సాగాలి అంటూ 'మానవాభ్యుదయం వైపు వడివడిగా అడుగులేద్దాం' అంటారు.

### 'తెలుగు కవితకు తెగులుపట్టిందా...?

తెలంగాణపై ప్రేమతో పాటు ప్రత్యేకతను తెలుపుతూ ఎన్నో పోరాటాల అమరుల త్యాగ ఫలితంగా శుభ ఘడియలు వచ్చాయంటూ, హైదరాబాద్ చారిత్రక కట్టడాలను రగులుతున్న నగరం కవితలో పొందుపరిచారు. ఆనాటి సాహిత్యం నేడు లేదని యాదికి చేస్తూ 'తెలుగు కవితకు తెగులుపట్టిందా...? అని సందేహం వ్యక్తం చేశారు. 'యుద్ధ మేఘం' కవితలో కవి తన ఆలోచన విధానం తెలియపరచి కవిత్వంపై ఉన్న స్వాభిమానం చూపెడుతూ ఈ అనంత విశ్వంలో నేను అణువంత అంటూ, పండుగలు ఉన్నవాడికే.. లేని వారికి కాదంటూ, ఉన్న దాంట్లో పేదలు సర్దుకుపోతూ నిజమైన ఆనందం పొందుతారన్నారు. కవిత్వం లగ్జరీ గదులలో కాదు పేదవాడి నిజ జీవితంలోకి తొంగి చూసి రాయమంటారు, మధురానుభూతులను డిక్షనరిగా అభివర్ణించుకున్నారు.

### శ్వేతవర్ణపు శాంతి బాటలో యువత..

ఓపికే స్త్రీకి వజ్రాయుధమని, కట్టు, బొట్టు, గాజుల సవ్వడితో స్త్రీల యొక్క ఔన్నత్యాన్ని గొప్పగా చెప్పుకువచ్చారు. విధ్వంసం మంచిది కాదంటారు దాంతో ప్రాణ నష్టం జరుగుతుందని శాంతికై తపించాలంటూ 'సందేశం' కవితలో శాంతి కోసం అడుగులు వేయాలంటూ యువత కూడా శ్వేతవర్ణపు శాంతిని నియమించాలంటారు. స్వచ్ఛమైన ప్రేమ వల్ల పొందే అనుభూతి, మాధుర్యాన్ని తెలిపారు. అన్వేషణ మనిషి లక్షణం అంటూ ఓడిన వాడికి సానుభూతి ఉంటుంది అన్నారు. పిరికితనం మంచిది కాదన్నారు.

### కవిత్వమే నేనయ్యా..!

పెరుగుతున్న నిత్యావసర ధరలతో పేదల బ్రతుకు బండి నడవడం లేదంటూ అభివృద్ధికి సంక్షేమాలు, చట్టాలు ఎన్ని వచ్చిన పేదలు నేటికి నిరుపేదలుగా ఉన్నారని తెలిపారు. అక్షరము ఆనాటి నుండి నేటి వరకు అక్షరంతో ప్రయాణిస్తూ 'కవిత్వమే నేనైనాను' అంటారు. 'ఓ మనిషి' కవిత్వంలో ఆహారము వ్యర్థం చేయరాదంటారు. కార్మికులు ఏకమై, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉద్యమకారులు ఒకటి కావాలంటూ ఉద్యమాన్ని ఏకతాటిపైకి నడిపే నేత ఉత్తమం అన్నారు. 'చెట్టు కూలితే' కవితలో చెట్టు ఉపయోగాలు తెలియజేస్తూ, ప్రతి వస్తువు సందర్భంలో కవిత్వం ఉంది అంటారు. మరణం ఓ అత్యద్భుతమని వర్ణిస్తూ, ఏదీ శాశ్వతం కాదంటారు. 'ఆత్మఘోష' కవితలో పూర్వ జ్ఞాపకాలు వదిలి కొత్త ప్రపంచంలోకి వెళ్లమంటూనే, ఇష్టమైనదే బాధిస్తుందన్నారు.

### సూర్యచంద్రులు ఉన్నంత కాలం కవిత్వం

'నా కవిత'లో కవిత్వం రాయడానికి పడే కలం వేదనను తెలుపుతూ సూర్యచంద్రులు ఉన్నంత కాలం కవిత్వం ఉంటుంది అన్నారు. వ్యక్తిత్వం దృఢమైన సౌధం అంటూ, నుదుటి మీద గాయం కంటే గుండె గాయం చెదపురుగులా తొలుస్తుందని తెలిపారు. చైతన్య కావాలంటూ సత్యం పలుకమంటారు. బాల్యం నాటి రోజులు మళ్లీ వస్తే బాగుండని అభిప్రాయపడ్డారు. అక్షరాలు బలమైనవని తెలుపుతూ, ఉన్నత ఆలోచనలతో ముందుకు పోవాలి అంటునే, అక్షరానికి అంతం లేదంటారు. దేవుడి సాక్షిగా మనం ఏకమై విహరించలంటూ, గుండెలోని ప్రేమను గుర్తుకు చేస్తూ, అర్ధాంగిని అమృత మూర్తిగా వర్ణిస్తూ తను తోడుంటే ప్రపంచాన్నే గెలవచ్చు అంటూ భార్యపై ఉన్న మమకారం చాటుకున్నారు.

### చినుకు పులకరిస్తుంది కానీ..

కవచం కవితలో పుట్టింటికి దూరమై భర్తను పోగొటుకున్న స్త్రీ పడే వేదన తెలిపారు. చినుకు పులకరిస్తుంది అంటూనే, వ్యవసాయానికి గతంలో అయ్యే అప్పు 'మొంబత్తి' కవితలో, తుఫాను నష్టం తెలిపారు. చక్కని చుక్క అంటూ గత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ మెత్త ప్రత్యేకతను తెలిపారు. సముద్ర ప్రయాణంలో ఆటుపోట్లను తెలుపుతూ, అక్షరం వజ్రాయుధమని, కవి మాత్రమే హృదయ స్పందనను తెలుపగలరంటారు. ప్రకృతి సౌందర్యానికి మనం రాసే అక్షరాలు ఇతరులకు నచ్చితే 'మధురామృతం' అంటారు. చివరి కవిత అయిన 'నా దేవత' లో తన కవిత రచనకు మూలం తన అర్ధాంగి అని చెప్పకనే చెప్పారు. ఈ పుస్తకం ఒక కొత్తదనంతో పులకించి పోయ్యేలా భావ కవితను పొందుపరుస్తూ సమాజం ధర్మం వైపు నడిచేలా ప్రతి కవితను అద్భుతంగా వర్ణిస్తూ ప్రతి అక్షర కదలిక మంచికే అని తెలుపుతూ, ఇలాంటి పుస్తకాలు మరిన్ని వెలుగులోకి రావాలని ఆశిద్దాం.

# అవును.. మేము పరాన్న జీవులమే!

'నా ఆశలన్నీ యువతపైనే ఉన్నాయి. ఆధునిక యువత నుంచే నా అనుచరులు వస్తారు. వారు సింహాల్లాగా పనిచేసి దేశంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారు' అని ఈ దేశ యువతను ఉద్దేశించి స్వామి వివేకానందుడు చెప్పిన మాటలివి. 'దేశంలోని కొందరు నిరుద్యోగులు సోషల్‌మీడియా, ఆర్టీఐ కార్యకర్తల ముసుగులో వ్యవస్థలపై దాడి చేస్తూ సమాజానికి బొద్దింకలు/పరాన్నజీవుల్లా మారుతున్నారు' అని ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలివి. దీశీశ్రీశ్రీఎషశీశీస & నాశీబ్ష్ట్ర ాంఞఖఅ ఖీఅశ్రీఎ భారతీయ రాజకీయాలు ఎప్పుడూ సంచలనాలకు, ఆసక్తికరమైన మలుపులకు నిలయం. అయితే, ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, సంపాదకీయాలు, వీధిపోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్నది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతున్నది. ఈ క్రమంలో జెన్-జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తటం విశేషంౖాశీశ్రీఊఅఎం సుమారు 147 కోట్ల ఈ దేశ జనాభాలో 65శాతానికి పైగా జనాభా 35ఏండ్ల లోపు ఉన్నవారే. అంటే ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగిన దేశమిది. ఈ దేశ భవిష్యత్తును పరాన్నజీవులతో పోల్చడం వెనుక అంతర్యమేమిటో కానీ దానికి పర్యవసానం మాత్రం ప్రస్తుతం చూస్తున్నదే. అపారమైన శక్తి కలిగిన ఈ దేశ యువతను అవమానిస్తుంటే..అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమాల వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటు కు గత శనివారం శ్రీకారం చుట్టారు. ఏర్పాటు చేసిన కొన్ని గంటల్లోనే ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోవర్స్ సంఖ్య పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకంటే కూడా 1.6 కోట్ల ఫాలోవర్స్‌తో దేశంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది. భూమిపై అణుబాంబు దాడి జరిగినా, తీవ్రమైన విపత్తులు వచ్చినా తట్టుకుని జీవించగలిగే ఏకైక జీవి బొద్దింక. ఎంతటి కఠిన పరిస్థితుల్లోనైనా అది తన ఉనికిని కాపాడుకుంటుంది. డిజిటల్ క్రియేటర్లు ఈ వైజ్ఞానిక సత్యాన్ని భారతీయ రాజకీయ నాయకులకు అన్వయించారు. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఏ సిద్ధాంతం గెలిచినా.. కొందరు నాయకులు మాత్రం తమ పదవులను, ఉనికిని కాపాడుకోవటానికి రాత్రికి రాత్రే అధికార పార్టీలోకి మారిపోతుంటారు. సిద్ధాంతాలు, విలువలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అధికారంలో కొనసాగే అవకాశవాద, ఫిరాయింపు నాయకులను బొద్దింకలతో పోలుస్తూ సృష్టించిన పేరే ఈ కాక్రోచ్ జనతా పార్టీ. తమకంటూ ఓ మ్యానిఫెస్టో కూడా ప్రకటించడం విశేషం. మన దేశ యువతరం ఆలోచనలు ఎంత ఉన్నతంగా ఆలోచనాత్మకంగా ఉన్నాయనేదానికి సాక్ష్యమే వారు ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పలు అంశాలు. వాస్తవానికి ఇది రాజకీయ పార్టీ కాకపోయినా ఆ స్థాయిలో ఈ దేశ భవిష్యత్తు గురించి ఆలోచించడం ఎంతో గొప్పవిషయమే కదా. వాటిలో ప్రధానంగాడ ఎన్నికల ముందు ఒక పార్టీలో ఉండి, గెలిచిన తర్వాత మరో పార్టీలోకి దూకే (జంపింగ్) పార్టీఫిరాయింపులను సహించబోమని నాయకుల ప్రవర్తనను తీవ్రంగా హేళన చేస్తున్నది. ప్రధానంగా సుప్రీంకోర్టు జడ్జీలు పదవీవిరమణ చేసిన అనంతరం ఎలాంటి రాజ్యసభ పదవి ఇవ్వబోమని హామీ ఇచ్చింది. కేంద్రంలో ఉన్న బీజేపీ చేసిన ఇలాంటి పనులను గుర్తు చేసింది. గత తరాల వారు రాజకీయాలపై అసంతృప్తి ఉంటే నిరాశ పడటమో, లేదా ఓటింగ్ కు దూరంగా ఉండటమో చేసేవారు. కానీ నేటి జెన్-జీ యువత తమ నిరసనను చాలా సృజనాత్మకంగా వ్యక్తపరుస్తున్నది. సమాజంలో పెరుగుతున్న అవినీతిని, రాజకీయ అస్థిరతను చూసి కుంగిపోకుండా, నవ్వుకుంటూనే ఆలోచింపజేసేలా చేయడం వీరి ప్రత్యేకత. అది ప్రస్తుత కాలపు రాజకీయ నైతిక విలువల పతనానికి అద్దం పట్టే ఒక సామాజిక నిదర్శనం. యువత రాజకీయాలను ఎంత నిశితంగా గమనిస్తున్న దో నాయకుల అబద్ధాలను ఎంత సులభంగా పట్టుకుంటున్నదో చెప్పటానికి ఇదొక చకని ఉదాహరణ. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించటానికి, విమర్శించటానికి ఇటువంటి ఆరోగ్యకరమైన, హాస్యాస్పదమైన వ్యంగ్యం ఎంతైనా అవసరం. ఇదిలా ఉండగా దేశంలో నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్న పాలకులు మాత్రం ఈ జెన్‌జీ ఉద్యమంపై ముక్కున వేలేసుకోవటం విస్మయం కలిగిస్తున్నది. యువతను నేరుగా ఎదుర్కోలేక ఆ పార్టీ ఆకౌంట్‌ను డిలీట్ చేయించే పనిలో కేంద్ర సర్కార్ ఉన్నది. నీట్ పరీక్షా పత్రం లీకేజీపై కూడా సీజేపీ తన నిరసనను తెలియజేయటం విశేషం. సీజేపీతో పాటు నేషనల్ పారాసైటిక్ ఫ్రంట్(ఎన్‌పీఎఫ్) ఏర్పాటై నేర చరిత్రలేని నాయకులు పార్లమెంట్‌లో ఉండాలని, చిన్నపాటి వర్షానికే నదులను తలపించే రోడ్లు ఉండొద్దనేది తమ ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు అది పేర్కొన్నది. సోషల్‌మీడియాలో మీమ్స్ చేసుకుంటూ టైంపాస్ చేసేవాళ్లంటూ ఎగతాళి చేసిన వారంతా నేడు వాళ్ల పోరాటానికి సలాం చేయాల్సిందే. ప్రభుత్వాలను ప్రశ్నించే వారంతా సోషల్ మీడియా పార్టీలతో జత కడుతున్నారు. పాలకులు అసమర్థులుగా ఉన్నప్పుడు ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. రేపటి భవిష్యత్తు వాళ్లది. పేదరికంలేని దేశంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దటంలో ఈ సీజేపీ, ఎన్‌పీఎఫ్‌లు తప్పనిసరి. దేశం కోసం పాటుపడేవారంతా ప్రశ్నించటం నేర్చుకున్నప్పుడే దొంగలెవరో దొరలెవరో తెలుస్తుంది. ఏదేమైనా యువత రాజకీయాలు మాట్లాడటం ఒక శుభ పరిణామమనే చెప్పాలి.

# టెన్త్ క్లాస్ విద్యార్థులకు మరో ఛాన్స్



ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 25 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం టెన్త్ క్లాస్ సప్లమెంటరీ ఎగ్జామ్స్ మే 25 నుండి జూన్ 4 వరకు నిర్వహిస్తుంది. నుండి పదో తరగతి సప్లమెంటరీ ఎగ్జామ్స్ ప్రారంభంగాకాగా ఎర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ గవర్నమెంట్ హై స్కూల్ నందు టెన్త్ క్లాస్ లో తెలుగు సబ్జెక్టు ఫెయిల్ అయిన విద్యార్థులు తెలుగు ఎగ్జామ్స్ కు హాజరయ్యి పరీక్ష రాయడం జరిగింది. ప్రతిష్ట బందోబస్తు నందు జరుగుతున్న పదవ తరగతి సప్లమెంటరీ ఎగ్జామ్స్ ను మండలవిద్యాశాఖ అధికారులు పర్యవేక్షించారు.

## తాలీం ఏ హూనర్ ఉచిత ఉన్నత విద్యాపథకానికి బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని మెహతాబ్ ఎంపిక

### మెహతాబ్ ను అభినందించిన బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప



ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 25 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ముస్లిం మైనారిటీ విద్యార్థుల కోసం ' 'తాలీం ఏ హూనర్' (ఉచిత ఉన్నత విద్యా పథకం) పేరుతో మే 17 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిభా పరీక్షను నిర్వహించారు. టెన్త్ క్లాస్ (10వ తరగతి) పూర్తి చేసిన అర్హులైన విద్యార్థులకు ఉచిత కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు, నీట్ (NEET) eT]jáTT Cñ‡‡ (JEE) వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందించేందుకు ఈ పరీక్షను చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 250 మంది ఎంపిక కాగ ఎర్రగొండపాలెం నుండి బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని షేక్.మెహతాబ్ ఎంపిక అయినట్లు బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప ఒక ప్రకటనలో తెలిపారు. మార్చిలో జరిగిన 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మెహతాబ్ 600 గాను 589 మార్కులతో మండలం ఫస్ట్ సాధించిందని,ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో జరిగిన ప్రతిభా పరీక్షల్లో అత్యున్నత ప్రతిభను చూపి 2 సం. రాలు ఇంటర్మీడియట్ కార్పొరేట్ విద్యకు మరియు నీట్,జె.ఈ.ఈ.వంటి పోటీ పరీక్షలకు పూర్తి ఉచిత శిక్షణ కు ఎంపిక కావడం ఆనందదాయకమని అన్నారు. రెండు సంవత్సరాలు రాష్ట్రం లో పేరు గాంచిన కార్పొరేట్ ఇంటర్మీడియట్ కళాశాలలో చదువు,వసతి పూర్తి గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు వారు ఏర్పాటు చేస్తారని అన్నారు మెహతాబ్ ను స్కూల్ ఉపాధ్యాయులు అభినందించారు.

## అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ..





అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 25 :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా, ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలి

### స్వచ్ఛభారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వెంటనే మొదలు పెట్టాలి

### కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను లక్ష్యం మేరకు పూర్తి చేయాలి

### జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్





అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 25 :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జిల్లా వాటర్ & శానిటేషన్ మిషన్ (డిడబ్ల్యుఎస్ఎం) సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వేసవి అత్యవసర కార్యాచరణ ప్రణాళిక (సమ్మర్ కంటింజెన్సీ యాక్షన్ ప్లాన్) కింద రెండు మూడు రోజుల్లో ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో అత్యవసర త్రాగునీటి సరఫరాకు సంబంధించిన పనులను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని, వాటికి మంజూరు తీసుకోవాలన్నారు. త్రాగునీటికి సంబంధించి 50 లక్షల రూపాయలు నిధులు విడుదల అయ్యాయి, వాటిని అత్యవసర పనులకు ఉపయోగించుకోవాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద 940 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు కావడం జరగగా, అందులో 200 పూర్తి కాగా, 239 పురోగతిలో ఉన్నాయని, 501 నాట్ స్టార్టెడ్ లో ఉన్నాయని, అన్నింటిని వెంటనే మొదలు పెట్టాలన్నారు. కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ కు సంబంధించి 2026 - 27లో 17.89 కోట్ల రూపాయలతో 649 మంజూరు కాగా, నాట్ రిక్వర్డ్ 12 ఉండగా, 637 అవసరం కాగా, అందులో 64 పూర్తి కావడం జరిగిందని, 489 పురోగతిలో ఉన్నాయని, 84 ఇంకా మొదలు కాలేదని, లక్ష్యం మేరకు డిసెంబర్ నాటికి అన్నింటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో, హాస్టల్స్ లో, రెసిడెన్షియల్ స్కూల్స్ లలో మంజూరు చేసిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లకు సంబంధించి పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. దేవాలయాల్లో, తహసిల్దార్ కార్యాలయాల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, బస్టాండ్, ఇతర అవసరమైన ప్రాంతాలు, మండల సమాఖ్యల్లో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో జాగ్రత్తగా వాటర్ టెస్టింగ్లను చేపట్టాలని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, సోషల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ లో కూడా వాటర్ టెస్టింగ్ చేపట్టాలన్నారు. వేసవి సందర్భంగా వచ్చే జూలై వరకు త్రాగునీటి సరఫరాకి ఎలాంటి ఇబ్బంది లేదని అధికారులు తెలుపగా, ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఉన్నా త్రాగునీటి ఎద్దడి ఏర్పడిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, డిఈ చంద్రశేఖర్, ఆర్డబ్ల్యుఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

### ప్రకృతి వనరులను సంరక్షించాలన్న ప్రధాని పిలుపుతో "గ్యాస్మిత్ర" రూపొందించిన 14 ఏళ్ల యువ ఆవిష్కర్త రూపొందించిన వారు:

### గంధం ధీరజ్




అనంతపురం,**ఆంధ్రజననాడు,మే 25 :** శ్రీ సత్యసాయి జిల్లా, ఆంధ్రప్రదేశ్ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ఇచ్చిన ప్రకృతి వనరుల సంరక్షణ మరియు ఇంధనాన్ని బాధ్యతాయుతంగా వినియోగించాలన్న పిలుపుతో స్ఫూర్తి పొంది, ఆంధ్రప్రదేశ్కు చెందిన 14 ఏళ్ల యువ ఆవిష్కర్త గంధం ధీరజ్ "గ్యాస్మిత్ర" అనే బహుభాషా వినియోగదారుల అవగాహన పై మొబైల్ అప్లికేషన్ రూపొందించారు, ఈ వేడుక రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అనంతపురము స్పోక్ కార్యాలయ స్పోక్ సీ ఈ ఓ డా.ఆర్ హఫీజ్ భాష ప్రారంభించారు. ఈ గ్యాస్మిత్ర ద్వారా ౖనా+ బుకింగ్ అర్హత కాలిక్యులేటర్, గ్యాస్ లీకేజీ భద్రత సూచనలు, గ్యాస్ పొదుపు చిట్కాలు, ణూజ మోసాలపై అవగాహన వంటి సేవలను అందిస్తున్నారు. అదనంగా, ఈ వేదికలో 12 భారతీయ భాషలకు వాయిస్ సపోర్ట్ కూడా అందుబాటులో ఉంది. ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత ఏమిటంటే, దీన్ని రూపొందించిన గంధం ధీరజ్ 8వ తరగతి చదువుతున్న సమయంలో సాధారణ పాఠశాల విద్యను విడిచిపెట్టి ప్రస్తుతం ఇంటి వద్ద స్వయంగా చదువుకుంటూ టెక్నాలజీ మరియు ఆవిష్కరణలపై దృష్టి సారిస్తున్నారు. సామాన్య ప్రజల్లో భద్రత, పొదుపు మరియు సైబర్ మోసాలపై అవగాహన పెంచేందుకు సులభమైన సాంకేతిక వేదికగా గ్యాస్మిత్రను రూపొందించినట్లు ధీరజ్ తెలిపారు. గ్యాస్మిత్ర మొబైల్ మరియు వెబ్ ప్లాట్ఫారమ్లలో అందుబాటులో ఉంది.




వెబ్సైట్: gasmitra.org

# గోవధ జరగరాదు :జిల్లా కలెక్టర్.

గుంటూరు. **ఆంధ్రజననాడు,మే 25 :** జంతు వధ నిషేధిత చట్టం కింద గో వధ జరగరాదని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. గో వధ నిషేధం మరియు జంతు వధ నివారణ చట్టం క్రింద బక్రీద్ రోజున గో వధ, ఇతర అనధికార జంతువుల వధపై జిల్లా కమిటీ సమావేశం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. అధీకృత స్థలంలో మినహా బయట ఎక్కడ జంతు వధ జరగరాదని చెప్పారు. గోవులను వధించరాదని, అధికారికంగా ధృవీకరించిన గొర్రెలు, మేకలను మాత్రమే వధింపుటకు అనుమతించడం జరుగుతుందని తెలిపారు. అధికారికంగా గుర్తించి ధృవీకరణ జరిగిన జంతు వధ ప్రదేశాలలో మాత్రమే అనుమతించిన జంతువుల వధకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ మేరకు సంబంధిత శాఖల పర్యవేక్షణకు ఆదేశాలు జారీ చేశారు. ధృవీకరణ జరిగిన జంతు వధ ప్రదేశాలలో పర్యావరణ అనుమతుల మేరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ శాఖ స్పష్టమైన పర్యవేక్షణ చేయాలని, కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలో ఉన్న అధీకృత జంతు వధ శాలలను గుర్తించాలని, తాత్కాలిక జంతు వధ శాలలకు దరఖాస్తు చేసిన వారికి నిబంధనలు మేరకు అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. తాత్కాలిక జంతు వధ శాలల ఏర్పాటుకు మున్సిపల్, రెవిన్యూ, పంచాయతీరాజ్ అధికారులను సంప్రదించాలని సూచించారు. తాత్కాలిక జంతు వధ శాలల ఏర్పాటు, అనుమతులు వంటి అంశాలపై జిల్లా మైనార్టీ అధికారి సమన్వయ అధికారిగా పనిచేసి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఏర్పాట్లు, సమన్వయంలో అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జంతు వధ శాలల పరిస్థితిపై నివేదిక సమర్పించాలని పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులను



ఆదేశించారు. జంతు రవాణాను పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆరు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన బృందాలు పక్కాగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రవాణా శాఖ సైతం పశు రవాణాపై నిఘా పెట్టాలని ఆదేశించారు. సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా పెట్టమని జిల్లా కలెక్టర్ అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అనవసర వదంతులు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనిపై పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అనవసర వదంతులు సృష్టించే వారిపైన, వదంతులుపైన సమాచారం అందించాలని ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను కోరారు. పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందల్ మాట్లాడుతూ, బక్రీద్ పండుగ రోజున గో వధ జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. డ్రోన్ ద్వారా పరిశీలన చేస్తామని చెప్పారు. కొన్ని సున్నిత ప్రదేశాలను గుర్తించామని చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులపైనా నిఘా పెట్టమని తెలిపారు. బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు. పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ, బక్రీద్ రోజున గో వధ జరగరాదన్నారు. గో వధ జరగకుండా పర్యవేక్షణకు



పశు సంవర్ధక శాఖ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. మూడు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఎద్దులను కూడా వధించరాదని అన్నారు. దేనికి ఉపయోగపడదని అధికారికంగా ధృవీకరించిన తరువాత మాత్రమే వధించుటకు అవకాశం ఉందని చెప్పారు. గర్భం దాల్చిన ఏ జంతువును వధించరాదని పేర్కొన్నారు. ఒంటె లను కూడా వధించరాదని చెప్పారు. గో సంరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, అనధికార ప్రదేశాలలో గో వధ జరిగే అవకాశాలు ఉన్నాయని, డ్రోన్ ద్వారా నిఘా పెట్టి పరిశీలన చేయాలని కోరారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, తెనాలి ఇన్ ఛార్జ్ సబ్ కలెక్టర్ లక్ష్మీ కుమారి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారథి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ఉప రవాణా కమిషనర్ కె.సీతారామి రెడ్డి, డి.ఎస్పీలు అజీజ్, శ్రీనివాస్, కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి.నజీనా బేగం, గో సంరక్షణ కమిటీ సభ్యులు బి.వి.శివ రావు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల నమ్మకాన్ని నిలబెట్టడమే పోలీసుల బాధ్యత ...'

### PGRS » అర్జీలపై ఎస్పీ

### పి. జగదీష్ తక్షణ యాక్షన్!

### పీజీఆర్ఎస్ (PGRS) లో 140 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

### గడువులోగా సమస్యలు తేల్చాలని క్షేత్రస్థాయి అధికారులకు 'జూమ్' లో లైవ్ ఆదేశాలు

**ఆంధ్రజననాడు,మే 25 :** బాధితుల సమస్యలను చట్టపరిధిలో, అత్యంత వేగంగా పరిష్కరించి వారికి న్యాయం చేయడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ గారు స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన 'పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్' (గా+=ూ) కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి బాధితులు తరలివచ్చారు. ఎస్పీ స్వయంగా ప్రతి ఒక్క అర్జీదారుడి సమస్యను ఓపికగా విని, వారి నుండి మొత్తం 140 వినతులను స్వీకరించారు. స్పాట్లోనే జూమ్ కాన్ఫరెన్స్.. సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు కేవలం అర్జీలు తీసుకోవడమే కాకుండా, సమస్య తీవ్రతను బట్టి ఎస్పీ గారు తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే ఫోన్ ద్వారా ె మరియు 'జూమ్' కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి పోలీస్ అధికారులతో మాట్లాడారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణమే చట్టప్రకారం విచారణ జరిపి, నిర్ణీత గడువులోగా సమస్యలను



పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆయా స్టేషన్ల అధికారులను ఆదేశించారు.

**పోలీసుల బాధ్యతాయుతమైన పనితీరు :**

వచ్చిన ప్రతి పిటిషనర్కు న్యాయం జరిగేలా చూడటం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఈ సందర్భంగా ఎస్పీ గారు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి అధికారులు మరింత జవాబుదారీతనంతో వ్యవహరించాలని, బాధితులను ఇబ్బందులకు గురిచేయకుండా నిర్ణీత సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. పోలీసుల స్పందన, బాధ్యతాయుతమైన తీరు పట్ల అర్జీదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.



**అర్జీదారులకు భోజన సదుపాయం :**

దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం జిల్లా పోలీస్ శాఖ ఇస్కాన్ (ISKCON) సంస్థ సహకారంతో భోజన వసతి కల్పించింది.

పీజీఆర్ఎస్కు విచ్చేసిన బాధితులకు, వారి సహాయకులకు పోలీస్ అధికారులు భోజన సౌకర్యాన్ని పర్యవేక్షించారు.

**పాల్గొన్న అధికారులు :**

ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా, జిల్లా పోలీస్ కార్యాలయ (ఙూా) సిబ్బంది, మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కనుంపల్లిలో ఎంఎస్ఎంఈ పార్క్ కి భూమి పూజ

### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ, తదితరులు..

అనంతపురం, **ఆంధ్రజననాడు,మే 25 :** విజయవాడలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ లో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు పాల్గొని, పారిశ్రామిక పార్కులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కనుంపల్లి వద్ద ఎంఎస్ఎంఈ పార్క్ కి భూమి పూజ చేసే కార్యక్రమం నిర్వహించగా, ఇందులో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఈరోజు గార్లదిన్నె మండలం కనుంపల్లి వద్ద ఏపీఐఐసి ఆధ్వర్యంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో ప్రతి ఒక్క నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్క్ పెట్టాలన్న ఉద్దేశంతో ఎంఎస్ఎంఈ పార్క్ కు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గత నెల రోజుల సమయంలో ఎమ్మెల్యే, ఏడిసిసి చైర్మన్, ఇక్కడున్న రైతులు అందరి సహాయ సహకారాలతో సుమారు 55 ఎకరాల దాకా పరిశ్రమల శాఖకు ఇవ్వగలిగామని, ఇందులో కొంత భూమి తీసుకోవాల్సిన అవసరం ఉందని, రాబోయే నెలలోపు దీనిని ఖచ్చితంగా పరిష్కరిస్తామన్నారు. అందరు ప్రజాప్రతినిధుల సహకారంతో సిబ్బంది అంతా కలిసి పనిచేయడంతో పార్క్ ఏర్పాటు చేయగలిగామని, ఇందుకు ఎమ్మెల్యే, చైర్మన్, ఆర్డీవో అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. పరిశ్రమలు వస్తేనే ఆ ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుందని, ఉద్యోగాలు రావాలంటే పారిశ్రామికీకరణ జరగాలని, ఈ ప్రాంతం చాలా లబ్ధి కలిగినదని, జాతీయ రహదారికి చాలా దగ్గర ఉందని, సుమారు ఏడు కోట్ల రూపాయలతో ఏపీఐఐసి అడ్మిన్ శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, రాబోయే ఆరు నెలల్లో 20 ఎకరాల్లో లేఅవుట్లు వేసుకుని ప్లాట్లను చేసి ప్లాట్లవారిగా ఇవ్వడానికి అవకాశం ఉంటుందన్నారు. పారిశ్రామికవేత్తలు కనుంపల్లి ఎంఎస్ఎంఈ పార్క్ ను ఉపయోగించుకోవాలని, ఇక్కడ యూనిట్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ పార్కులో రోడ్స్, డ్రైనేజీలు, విద్యుత్ సరఫరా, తదితర అన్ని సదుపాయాలు కల్పించడానికి అవకాశాలు ఉన్నాయని, పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సింగనమల శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఈరోజు సింగనమల నియోజకవర్గంకు శుభదినమని, ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు ఎన్నో ఏళ్ల కల అన్నారు. మంత్రి నారా లోకేష్ గారు తన పాదయాత్రలో ఈ ప్రాంతానికి ఖచ్చితంగా పలు పరిశ్రమలు తీసుకువస్తామని ఇచ్చినటువంటి హామీని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లకే ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేస్తున్నారని, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యంలో నేడు పెద్ద ఎత్తున 38 ఎంఎస్ఎంఈ పార్క్ లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు. సింగనమల నియోజకవర్గంలో కనుంపల్లిలో దాదాపు 140 ఎకరాల్లో 110 ఎకరాలకు భూసేకరణ చేయడం జరిగిందని, అందులో 55 ఎకరాలకు అన్ని క్లియరెన్స్ చేసి రైతులకు సంపూర్ణంగా సుమారు 13 కోట్ల రూపాయల నష్టపరిహారం చెక్కులను అందించి పార్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఉపాధి అవకాశాలు పెంచేందుకు, ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలనే ముఖ్య ధ్యేయంతో ముఖ్యమంత్రి గారి సంకల్పంతో ముందుకు వెళ్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పరిశ్రమలు ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు భాగంగా ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతంలో ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉంటుందన్నారు. ఈ ఎంఎస్ఎమ్ఈ పార్క్ ద్వారా కనుంపల్లి మరియు గార్లదిన్నె మండలానికి చాలా ఉపయోగకరంగా పరిశ్రమలకు స్థాపించుటకు ఎంతో అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కేశవ నాయుడు, జిఎండిఐసి శ్రీనివాస్ యాదవ్, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ దేవకాంతమ్మ, గార్లదిన్నె తహసీల్దార్ మల్లికార్జున, ఏపీఐఐసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలు & ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం..




### ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోబడును..

### జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

అనంతపురం,**ఆంధ్రజననాడు,మే 25 :** బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలు & ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం అని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలు & ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం అనే పోస్టర్ లను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా ఆవులు, దూడలు & ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం అని, ఉల్లంఘించిన వారిపై జంతుహింస నివారణ చట్టం - 1960, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధము మరియు పశు సంరక్షణ చట్టం -1977ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బక్రీద్ సందర్భంగా లైసెన్స్ ఉన్న వధశాలలో మాత్రమే పశువులను వధించాలన్నారు. పశువైద్యుల ధృవీకరణ పొందిన పశువులను మాత్రమే వధించాలన్నారు. జంతు సంక్షేమ చట్టాలు (PCA Act, 1960) మరియు రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, పశువులను మానవీయంగా రవాణా చేయాలని, స్థానిక మున్సిపల్ చట్టాలు FSSAI నిబంధనలు పాటించాలని, అక్రమ వధ లేదా క్రూరత్వం కనిపిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. లైసెన్స్ లేని వధశాలలో లేదా అనుమతి లేని ప్రదేశాలలో పశువులను వధించకూడదన్నారు. చూడి పశువులను, మూడు నెలలలోపు దూడలను మరియు పశువెద్యుల ధృవీకరణ లేని పశువులను వధించకూడదని, ఒంటెలను మరియు గోవులను వధించకూడదన్నారు. పశువులకు అనవసరమైన నొప్పి లేదా బాధ కలిగించకండని, ౖజూ ూఌ, 1960 లేదా సంబంధిత నియమ నిబంధనలను ఉల్లంఘించరాదని, నియమాలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయమై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డిఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రమేష్ రెడ్డి, రామ్మోహన్, మల్లికార్జునరెడ్డి, ఆనంద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యరహిత గోదావరి కోసం..

## రంగంలోకి దిగిన డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్..





రాజమండ్రి, **ఆంధ్రజననాడు,మే 25 :** గోదావరి పుష్కర ఘాట్ నుంచి కోటిలింగాల ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి తీర కాలుష్యాన్ని, పుష్కర పనులను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. గోదావరి నదిలోకి కలిసే కాలుష్యకారక వ్యర్థాలు, జలాలు, వాటి నిర్వహణపై పూర్తిస్థాయి ఆడిట్ చేపట్టి నివేదిక ఇవ్వాలని అధికారులకు సూచించారు. గోదావరి పుష్కరాలను 'కాలుష్యరహిత గోదావరి' థీమ్ తో సాకారం చేసి నిర్వహించడానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. రాజమహేంద్రవరం పర్యటనలో భాగంగా పుష్కరాల ఘాట్ నుంచి కోటిలింగాలు ఘాట్ వరకు పడవలో ప్రయాణించి గోదావరి జలాల కాలుష్యకారక ప్రాంతాలని పరిశీలించారు. పుష్కరాల్లో చేయాల్సిన పనుల తీరు, త్వరలో చేపట్టబోయే పనుల ప్రణాళికను స్వయంగా పరిశీలించారు.

# రోహిణి కార్తె మొదలైంది..

## మీ రోళ్ళు పగులుతాయి.. జాగ్రత్త..!



**ఆంధ్రజననాడు,మే 25 :** రోహిణి కార్తె నేటి నుంచి మొదలు కానుంది. ఈ రోజు రాత్రి 8:24 గంటలకు ప్రారంభం కానుందని పంచాంగం చెబుతోంది. సూర్యుడు రోహిణి నక్షత్రంలోకి ప్రవేశించడం వల్ల కిరణాలు నేరుగా భూమిని తాకుతాయి. ఈ సమయంలో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుందని, 'రోహిణిలో రోళ్లు పగులుతాయి' అని కూడా పెద్దలు అంటుంటారు. ఈ కార్తె ముగిసిన తర్వాత జూన్ 8 నుంచి మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. ఆ సమయంలో నైరుతి రుతుపవనాలు విస్తరించి, వర్షాలు కురవడంతో వాతావరణం చల్లబడుతుంది.

## త్రిపురాంతకం మండలంలో భారీ వర్షం, ఈదురుగాలుల ధాటికి లేచిపోయిన మేడపి టోల్ గేట్ పైకప్పు

### ఘటన స్థలాన్ని సందర్శించిన ఎర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్



త్రిపురాంతకం**ఆంధ్రజననాడు,మే 25 :** మార్కాపురం జిల్లాలోని త్రిపురాంతకం మండలంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం, ఈదురుగాలుల ధాటికి లేచిపోయిన మేడపి టోల్ గేట్ పైకప్పు ఎగిరి 50 అడుగుల దూరంలో పడింది. ప్రమాద విషయం తెలుసుకున్న ఎర్రగొండపాలెం శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సందర్శించి టోల్గేట్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దేవుని దయవల్ల ఘటనా స్థలంలో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని,అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా బూత్ లెవెల్ ఏజెంట్లు, ఇన్‌ఛార్జ్‌లతో ప్రత్యేక సమావేశం..






గుంతకల్, **ఆంధ్రజననాడు,మే 25 :** గుంతకల్ పట్టణం లోని మాజీ ఎమ్మెల్యే గారి క్యాంప్ ఆఫీస్ నందు గుంతకల్ పట్టణం మరియు మండలానికి సంబంధించిన బూత్ లెవెల్ ఏజంట్ల తో సమావేశంలో ముందుగా స్వర్గీయ కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నీవాళ్లు అర్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి వై.నైరుతిరెడ్డి గారు, నియోజకవర్గం అబ్జర్వర్ లింగాల శివశంకర్ రెడ్డి గారు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ాఅ= ఇంచార్జ్ గోపీనాథ్ గారు.... గుంతకల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ అందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ వై.వెంకటరామిరెడ్డి గారి ఆదేశాలు మేరకు గుంతకల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి నైరుతి రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్షేత్రస్థాయి నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లతో రాబోయే SIR (Special Intensive Revision) ప్రక్రియపై అవగాహన సమావేశం. కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ మరియు మారిన వివరాల అప్‌డేట్ వంటి అంశాలతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. బూత్ స్థాయి కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది. ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా మనం అందరం సమిష్టిగా కృషి చేసి పార్టీని మరింత బలోపేతం చేద్దాం. ఈ సమావేశంలో పవర్ పాయింట్ ద్వారాఇంఛార్జ్ గోపీనాథ్ గారు, శ్రీమతి వై.నైరుతిరెడ్డి గారు వివరించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ పట్టణం మరియు మండలం అధ్యక్షులు, మండల వివిధ అనుబంధ సంఘాల నాయకులు, నియోజకవర్గం అనుబంధ సంఘాల నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ా= కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు , మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాల మరియు వార్డుల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ కిపార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## డిజిటల్ మహానాడు పనులను పర్యవేక్షించిన యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు



పుల్లలచెరువు **ఆంధ్రజననాడు,మే 25 :** ఈ నెల 27, 28 తేదీలలో పుల్లల చెరువు మండలంలో జరగనున్న డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పుల్లల చెరువు మండలం క్లస్టర్-04 పరిధిలో పిడికిటి వారిపల్లె గ్రామ పరిధిలో నాయుడుపాలెం (కొత్తూరు) లో ఉన్న శ్రీ సాయి కాన్సెప్ట్ స్కూల్ నందు ఏర్పాటు చేయనున్న మహానాడు వేదికను యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారు సోమవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమ నిర్వహణ, సౌకర్యాలు మరియు ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రగొండపాలెం లో గాలివాన బీభత్సం ఎగిరిపోయిన రేకులు, పడిపోయిన భారీ వృక్షాలు



ఎర్రగొండపాలెం **ఆంధ్రజననాడు,మే 25 :** ఎర్రగొండపాలెం పట్టణం నందు సోమవారం సాయంత్రం గాలివాన బీభత్సం సృష్టించింది. గాలి వాన వలన ఎర్రగొండపాలెం పట్టణంలోని కొలుకుల రోడ్డులో గల పాత సామాను దుకాణం పై ఉన్న రేకులు ఎగిరి పడ్డాయి. దుకాణదారుడు మాట్లాడుతూ అకస్మాత్తుగా సంభవించిన గాలివాన వలన దుకాణం పై ఉన్న రేకులు ఎగిరిపోయి దుకాణంలో ఉన్న వస్తువులు తడిచిపోయి ఆర్థికంగా నష్టపోయానని ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేశారు. అలాగే పట్టణంలోని భారీ వృక్షాలు నేలకు కూలి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించాయి.



# మంత్రి నారా లోకేష్ గారు యూనివర్సిటీల సమన్వయంలో విఫలం : చంద్రశేఖర్ యాదవ్

- AP PGCET స్పోర్ట్స్ కోటా సర్టిఫికేట్ వెరిఫికేషన్ తేదీలు,సెమిస్టర్ పరీక్షల తేదీలు ఒకేసారి రావడం
- ముందస్తు ప్రణాళిక లేకుండా తేదీలు ఖరారు చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం
- చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వీసీ కి విజ్ఞాపన పత్రం
- సెమిస్టర్ పరీక్షలు మరియు స్పోర్ట్స్ కోటా వెరిఫికేషన్ ఒకేసారి నిర్వహించడం వల్ల విద్యార్థులు రెండింటికీ హాజరుకాలేని పరిస్థితి
- సెమిస్టర్ పరీక్షలు తర్వాత స్పోర్ట్స్ కోటా సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం మరియు యూనివర్సిటీ అధికారులకి విజ్ఞప్తి



అనంతపురం/ ఎస్.కె యూనివర్సిటీ /**ఆంధ్రజననాడు,మే 25 :** ఏపీ - పీజీసెట్ స్పోర్ట్స్ కోటా సర్టిఫికేట్ వెరిఫికేషన్ తేదీలను సెమిస్టర్ పరీక్షలతో ఒకేసారి నిర్వహించడం విద్యార్థుల పట్ల కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని వైస్సార్సీపీ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఘాటుగా విమర్శించారు. రాయలసీమ మరియు నెల్లూరు యూనివర్సిటీల పరిధిలో చదువుతున్న అండర్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు ఏపీ-పీజీసెట్ పరీక్షలు మే 11న నిర్వహించగా, స్పోర్ట్స్ కోటా సర్టిఫికేట్ వెరిఫికేషన్‌ను మే 22, 23 తేదీలలో నిర్వహించడం జరిగిందన్నారు. అదే సమయంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ పరిధిలో సెమిస్టర్ పరీక్షలు కొనసాగడం వల్ల వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, వైస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి నేత హేమంత్ తో కలిసి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారికి విజ్ఞాపన పత్రం అందజేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజ దృష్టికి తీసుకెళ్లి, సెమిస్టర్ పరీక్షలు మరియు స్పోర్ట్స్ కోటా వెరిఫికేషన్ తేదీల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వివరించారు. అనంతరం చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఒకవైపు సెమిస్టర్ పరీక్షలు, మరోవైపు స్పోర్ట్స్ కోటా వెరిఫికేషన్ ఉండటంతో విద్యార్థులు రెండింటికీ హాజరుకాలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా తేదీలు ఖరారు చేయడం వల్ల స్పోర్ట్స్ కోటా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యూనివర్సిటీల సమన్వయ లోపాలను పూర్తిగా నియంత్రించడంలో విఫలమయ్యారని చంద్రశేఖర్ యాదవ్ ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరించడం దారుణమన్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించి, సెమిస్టర్ పరీక్షలు మరియు ప్రాక్టికల్స్ పూర్తైన అనంతరం స్పోర్ట్స్ కోటా సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు మరో అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ విద్యార్థి విభాగం నాయకులు మనోజ్, జస్వంత్ రెడ్డి, అశోక్, శివ, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యత:58 ఫిర్యాదుల స్వీకరణ

## బాధితులకు 7 రోజుల్లోపు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశం





అనకాపల్లి,ఆంధ్రజననాడు, మే 25: ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారికి భరోసా కల్పించడమే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ గారు బాధితుల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నేటి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 58 ఫిర్యాదులను స్వీకరించారు.

**ప్రధాన ఫిర్యాదులు:**

సివిల్ వివాదాలు: భూ తగాదాలు, మోసపూరిత ఘటనలు మరియు ఆస్తి సంబంధిత వివాదాలు. కుటుంబ సమస్యలు: కుటుంబ కలహాలు మరియు భార్యాభర్తల మధ్య వేధింపులు. ఇతర సమస్యలు: వివిధ ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన పౌర సమస్యలు. ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, ఎస్పీ గారు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే చర్యలు చేపట్టాలని ఈ క్రింది ఆదేశాలు జారీ చేశారు. 7 రోజుల్లో న్యాయం: ప్రతి ఫిర్యాదుపై 7 రోజుల్లోపు సమగ్ర విచారణ పూర్తి చేసి, బాధితులకు న్యాయం చేయాలి. నిష్పక్షపాత విచారణ: ఎటువంటి ఒత్తిళ్లకు లొంగకుండా, కేవలం వాస్తవాల ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. బాధితులకు సమాచారం: బాధితులకు తమ ఫిర్యాదుపై చేపట్టిన చర్యల గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారిలో నమ్మకాన్ని పెంపొందించాలి. నివేదిక సమర్పణ: విచారణ అనంతరం తీసుకున్న చర్యలకు సంబంధించిన పూర్తి నివేదికను తప్పనిసరిగా జిల్లా కార్యాలయానికి సమర్పించాలి.

**జిల్లా ఎస్పీ గారి వ్యాఖ్య:**

"ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన న్యాయం అందించడమే పోలీసు యంత్రాంగం ప్రధాన బాధ్యత. ముఖ్యంగా మహిళా రక్షణకు పెద్దపీట వేస్తూ, వారిని మోసగించే వారిపై ఉక్కుపాదం మోపుతాం. ప్రజా సమస్యల పరిష్కారంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారు." శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ (జిల్లా ఎస్పీ) ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ ఎల్.మోహన రావు, ఎస్సై శ్రీనివాస రావు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.

### సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు : సీఐ యుగంధర్, ఎస్ఐ నరేష్.



వెల్దుర్తి, **ఆంధ్రజననాడు,మే 25 :** రానున్న బక్రీద్ పండుగను మత సామరస్య వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని వెల్దుర్తి సర్కిల్ సీఐ యుగంధర్ మరియు ఎస్ఐ నరేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో ముస్లిం పెద్దలు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు మరియు శాంతి కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ యుగంధర్ మాట్లాడుతూ పండుగలు ప్రేమ, సోదరభావం, ఐక్యతకు ప్రతీకలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ ఈనెల 28న జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.మతసామరస్యానికి భంగం కలిగించే చర్యలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా కుల, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వీడియోలు, ఫోటోలు, సందేశాలు పోస్టు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, ఎలాంటి వదంతులను నమ్మకుండా ముందుగా నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు.అనుమానాస్పద సమాచారం లేదా సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.పండుగల సమయంలో రోడ్లపై రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రార్థనల కోసం మసీదులకు వచ్చే భక్తులు క్రమశిక్షణతో వ్యవహరించాలని, పోలీసు శాఖ సూచనలకు సహకరించాలని కోరారు.అలాగే ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం నేరమని, చిన్నపాటి వివాదాలు తలెత్తినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అధికారులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో ముస్లిం మత పెద్దలు, గ్రామ పెద్దలు, యువకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగ స్వామి గోశాలకు గరుకు స్తంభం విరాళం.

### గోవుల సంరక్షణకు యువత ముందుకు రావాలి : ఎల్లప్ప స్వామి.



కర్నూలు,**ఆంధ్రజననాడు,మే 25 :** కర్నూలు జిల్లా పెద్దటేకూర్ గ్రామ సమీపంలో వెలసిన పుణ్యక్షేత్రం శ్రీ రుక్మిణీ పాండురంగ స్వామి దేవస్థానం గోశాలలో భక్తి, సేవా భావాలతో గరుకు స్తంభం ఏర్పాటు కార్యక్రమం ఘనంగా జరిగింది. హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు కొరపోలు నాగేంద్ర ప్రసాద్ మరియు శ్రీమతి విద్యా ప్రవీణ దంపతులు గోశాలలో గోవుల అవసరార్థం గరుకు స్తంభాన్ని విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా గోశాల నిర్వాహకులు, శివజీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో గోవులకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు.గోవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా యువతరం గోసేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గోశాలలో ఏర్పాటు చేసిన గరుకు స్తంభం గోవులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొంటూ దాతలైన కొరపోలు నాగేంద్ర ప్రసాద్ విద్యా ప్రవీణ దంపతులను ప్రత్యేకంగా అభినందించారు.దాతలు మాట్లాడుతూ గోసేవ కంటే గొప్ప సేవ లేదని, గోవుల సంరక్షణకు తమవంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా గోశాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివజీవైక్య మఠాధిపతి ఎల్లప్ప స్వామి, ఆవోపా నాగేశ్వరరావు, ఆధ్యాత్మిక రచయిత ఇసకపల్లి శివరామ ప్రసాద్, ఆడిటర్ నారా నరసింహారావు, వైద్యం రామనాయుడు, హరి సింహనాయుడు తదితరులు పాల్గొని గోసేవ ప్రాముఖ్యతపై మాట్లాడారు. కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య సాగింది.

## గుత్తిలో మట్కా నిర్వహిస్తున్న 5 మంది అరెస్ట్ రూ.30 వేల నగదు స్వాధీనం.




గుత్తి **ఆంధ్రజననాడు,మే 25 :** గుత్తి టౌన్‌లో మట్కా నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. గుత్తి మరియు పరిసర ప్రాంతాల్లో ప్రజల వద్ద నుండి "ఒక రూపాయికి రూ.80 ఇస్తాం" అంటూ మట్కా నంబర్లు వ్రాయించుకొని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందడంతో గుత్తి సీఐ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. గుత్తి టౌన్ హరిజనవాడలోని మాతంగి మస్తాన్ ఇంటివద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో మాతంగి మస్తాన్ (40), మాతంగి యల్లప్ప (35), మాతంగి రాము (34), మాతంగి లక్ష్మన్న (32), మాతంగి రంగమ్మ (75) ఉన్నారు. వారి వద్ద నుండి రూ.30,000 నగదు, మట్కా చీటీలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో గుత్తి పోలీస్ స్టేషన్ ఎస్ఐలు కె.సురేష్, డి.అమీర్ ఖాన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తిలో అక్రమ హాస్టళ్లను వెంటనే సీజ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ.






గుత్తి, **ఆంధ్రజననాడు,మే 25 :** గుత్తి పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హాస్టళ్లను వెంటనే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుత్తి మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్వో)కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ యాదవ్ మాట్లాడుతూ, గుత్తి పట్టణంలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండానే హాస్టళ్లు నిర్వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. అలాంటి విద్యాసంస్థలపై తక్షణ చర్యలు తీసుకుని అక్రమ హాస్టళ్లను సీజ్ చేయాలని కోరారు. అదేవిధంగా కొన్ని ప్రైవేట్ పాఠశాలలు పుస్తకాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తూ, తమ వద్దనే పాఠ్యపుస్తకాలు కొనాలని తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నాయని విమర్శించారు. పాఠ్యపుస్తకాల విక్రయాలను వ్యాపారంగా మార్చిన పాఠశాలలపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహిస్తున్న అక్రమ హాస్టళ్లను మూసివేయకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి ధన, నాయకులు రామ్ చరణ్, విష్ణువర్ధన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగుమతిదారులకు షాక్

## పసిడి దిగుమతిపైనా పరిమితి పెట్టిన కేంద్రం



న్యూఢిల్లీ, మే 14: దేశంలోకి వచ్చే బంగారం, వెండి దిగుమతులపై బుధవారం సుంకాలను భారీగా పెంచిన మోదీ సర్కార్.. గురువారం దిగుమతులపైనా పరిమితుల్ని తీసుకొచ్చింది. అడ్వాన్స్ ఆథరైజేషన్ స్కీమ్ కింద పసిడి దిగుమతులు 100 కిలోలు మించరాదని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్టీ) ఓ బహిరంగ ప్రకటనలో తెలిపింది. ఈ పథకంలో జ్యుయెల్లరీ ఎగుమతిదారులు నగల తయారీకి అవసరమైన ముడి సరుకుగా బంగారాన్ని ఎటువంటి సుంకం లేకుండా దిగుమతి చేసుకోవచ్చు. అయితే ఇంతకుముందు ఎంతైనా దిగుమతి చేసుకొనే వీలుండేది. కానీ ఇకపై ఒక లైసెన్స్‌కు 100 కిలోలకు మించి ఒకేసారి దిగుమతి చేసుకోరాదు. అలాగే సదరు లైసెన్స్ కలిగిన ఎగుమతిదారు మళ్లీ పుత్తడిని దిగుమతి చేసుకోవాలంటే అంతకుముందు దిగుమతైన బంగారంలో కనీసం 50 శాతాన్ని (గరిష్ఠంగా 50 కిలోలు) ఎగుమతి చేసైనా లేదా ఎగుమతికి సిద్ధం చేసైనా ఉండాలన్న నిబంధనను డీజీఎఫ్టీ ఇప్పుడు పెట్టింది. ఇక కొత్తగా బంగారాన్ని దిగుమతి చేసుకోవాలనుకునే జ్యుయెల్లర్ ఎగుమతిదారు.. సంబంధిత అధికారులకు వారి నగల తయారీ కేంద్రాన్ని చూపించాల్సి ఉంటుందని, అన్నీ పరిశీలించిన తర్వాతనే నిబంధనలకు లోబడి లైసెన్స్‌ను మంజూరు చేస్తామని డీజీఎఫ్టీ ఈ సందర్భంగా పేర్కొన్నది. కాగా, ఎగుమతయ్యే ఉత్పత్తి తయారీలో వినియోగించే ఉత్ప్రేరకాలు, ప్యాకేజింగ్ సామగ్రి, ఇంధనం, చమురు వంటి దిగుమతులనూ ఈ స్కీమ్‌లోనే అనుమతిస్తారు. ఇక నగల ఎగుమతిదారులు 15 రోజులకోసారి తమ ఉత్పాదక కార్యకలాపాల నివేదికను తయారు చేయాల్సి ఉంటుంది. ఇందులోని పసిడి దిగుమతి, ఎగుమతుల వివరాలను స్వతంత్ర చార్టెడ్ అకౌంటెంట్ ధ్రువీకరించాల్సి ఉంటుంది. ఈ వివరాలన్నింటినీ నెలకోసారి సంబంధిత అధికారులు డీజీఎఫ్టీకి సమర్పించాల్సి ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి.

### 1.66 లక్షలకు పుత్తడి

బంగారం ధరలు మరింత పెరిగాయి. న్యూఢిల్లీలో పదిగ్రాముల పుత్తడి రూ.1.66 లక్షలకు చేరుకున్నది. రూపా యి పతనం చెందడం, అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతో అతి విలువైన లోహాలు ఎగువముఖం పడుతున్నాయి. దీంట్లోభాగంగా 99.9 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర రూ.650 అందుకొని రూ.1,66,000కి చేరుకున్నట్టు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. మరోవైపు, గత మూడు రోజులుగా భారీగా పెరిగిన వెండి ధరలు దిగువముఖం పట్టాయి. కిలో వెండి రూ.900 తగ్గి రూ.2,96,600కి దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 4,704.30 డాలర్లకు చేరుకోగా, వెండి 87.04 డాలర్ల దిగువకు పడిపోయింది.

# దారెత్తిస్తున్న ధరలు

### విజృంభించిన టోకు ద్రవ్యోల్బణం
### 42 నెలల గరిష్ఠానికి సూచీ
### ఏప్రిల్‌లో 8.3 శాతంగా నమోదు
### గల్ఫ్ యుద్ధంతో ఇంధన సెగ



న్యూఢిల్లీ, మే 14: ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభిస్తున్నది. టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం గత నెలలో ఏకంగా 42 నెలల గరిష్ఠాన్ని తాకింది. ఏప్రిల్‌లో 8.3 శాతంగా నమోదైనట్టు గురువారం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతకుముందు నెల మార్చిలో 3.88 శాతంగానే ఉండగా, నిరుడు ఏప్రిల్‌లో 0.85 శాతంగానే ఉండటం గమనార్హం.

### గల్ఫ్ వార్ దెబ్బ

అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం ప్రభావం.. భారత్‌పై స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ వార్‌తో అటు ఇంధన ఉత్పత్తికి, ఇటు సరఫరాకు ఇబ్బందులు ఏర్పడటంతో అంతర్జాతీయ విపణిలో ముడి చమురు ధరలు పరుగులు పెడుతున్నాయి. దేశీయ ఇంధన అవసరాలు దాదాపు 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతుండటంతో.. గ్లోబల్ మార్కెట్‌లో ఎగసిపడుతున్న క్రూడాయిల్ రేట్లు భారతీయ మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. పెరిగిన ద్రవ్యోల్బణం గణాంకాలు ఇందుకు అద్దం పడుతున్నాయి. ఏప్రిల్‌కుగాను ఇటీవల విడుదలైన రిటైల్ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం కూడా పెరిగింది తెలిసిందే. 3.48 శాతంగా నమోదైంది. నగల ధరలు, ఇతరత్రా గృహోపకరణాలు, ఆహారోత్పత్తుల రేట్లు పెరిగినట్టు తేలింది.

### ఇదీ సంగతి..

లోహాలు, రసాయనాలు, టెక్స్‌టైల్ రంగాల ఉత్పత్తుల రేట్లు పెరిగాయని, దీంతో కొత్త సిరీస్‌లో గరిష్ఠంగా ద్రవ్యోల్బణ గణాంకాలు నమోదైనట్టు సంబంధిత అధికార వర్గాలు చెప్తున్నాయి. ముఖ్యంగా ఇంధనం, విద్యుత్తు రంగాల్లో ధరలు గత నెలలో 42 నెలల గరిష్ఠాన్ని సూచిస్తూ 24.71 శాతంగా నమోదవడం గమనార్హం. మార్చిలో ఇవి కేవలం 1.05 శాతంగానే ఉన్నాయి. ముడి పెట్రోలియంలో ద్రవ్యోల్బణం రేటు 88.06 శాతంగా ఉన్నది. అక్టోబర్ 2021 తర్వాత ఇదే అత్యధికం. అమెరికాకు అండగా ఉంటున్నాయని పొరుగు దేశాలైన యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్, సౌదీ అరేబియాలపై ఇరాన్ దాడులు చేస్తున్నది చూస్తూనే ఉన్నాం. దీంతో ఆయా దేశాల్లో ముడి చమురు, గ్యాస్ ఉత్పత్తికి అవాంతరాలు ఎదురవుతున్నాయి. మరోవైపు హోర్ముజ్ జలసంధిలో నౌకల రవాణాకూ ఇరాన్ అడ్డు తగులుతున్నది. ఇది అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలను ఎగదోస్తున్నది. ఈ పరిస్థితి.. భారత్ సహా, అనేక దేశాలకు ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికే దేశంలో వంటగ్యాస్ ధరలు పెరిగినది విదితమే. ప్రీమియం పెట్రోల్, డీజిల్ ధరలూ పెరిగాయి. ఇక ఆహారోత్పత్తుల ధరల సూచీ 1.98 శాతంగా ఉన్నది. ఆహారేతర ఉత్పత్తుల ద్రవ్యోల్బణం 12.18 శాతానికి పెరిగింది. ఇలా.. ఇవన్నీ టోకు ద్రవ్యోల్బణం గణాంకాలను అమాంతం పెంచేశాయి.

# అత్యంత కనిష్టానికి పడిపోయిన రూపాయి..
# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్



భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. రూపాయి విలువ అత్యంత కనిష్టానికి పతనమవడం, క్రూడాయిల్ ధరలు పెరగడం మార్కెట్లపై దుష్ప్రభావం చూపింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 160.73 పాయింట్లు (0.21 శాతం) నష్టపోయి 75,237.99 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ50 కూడా 46.10 పాయింట్లు (0.19 శాతం) నష్టపోయి 23,643.50 వద్ద ముగిసింది. రూపాయి విలువ తగ్గడం, చమురు ధరలు పెరుగుదల, ద్రవ్యోల్బణం పెరుగుతుందనే భయం వంటివి ఇన్వెస్టర్లపై ప్రభావం చూపాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు ఇంకా కొనసాగడం, హోర్ముజ్ జలసంధి పూర్తి స్థాయిలో తెరుచుకోకపోవడం వంటివి కూడా ఇందుకు కారణాలు. ఈ కారణాలతో చమురు ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా బ్యారెల్ క్రూడాయిల్ ధర 109 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. మరోవైపు భారతీయ రూపాయి అత్యంత కనిష్ట స్థాయికి చేరింది. డాలర్‌తో రూపాయి విలువ 96.05 వద్ద ట్రేడవుతోంది. అంతకుముందు ఇది 95.9575 వద్ద కొనసాగింది. రూపాయి అత్యంత తక్కువ స్థాయికి చేరుకోవడం కూడా మార్కెట్లపై ప్రభావం చూపింది రూపాయి ఇంత తక్కువ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. ఈ రోజు 0.3 శాతం తగ్గింది. చమరు ధరల పెరుగుదల, విదేశీ ద్రవ్యం అధికం కావడం, పశ్చిమాసియాలో అస్థిరత వంటివి రూపాయి పతనానికి కారణాలు. ఇండియా చమురు దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతున్న సంగతి తెలిసిందే. అలాగే, అమెరికా వడ్డీ రేట్లు, మారక నిల్వలు తగ్గడం కూడా కారణాలుగా చెప్పుకోవచ్చు.

# వాహనదారులకు షాక్..
# పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిన కేంద్రం



దేశవ్యాప్తంగా వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం భారీ షాకిచ్చింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు సగటున రూ.3 పెంచుతున్నట్లు ప్రకటించింది. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి అమల్లోకి వచ్చాయి. పెరిగిన ధరలతో దేశ రాజధాని న్యూఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.97.77, డీజిల్ రూ.90.67కి పెరిగింది. హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్‌పై రూ.3.39, డీజిల్‌పై రూ.3.26 వరకు పెరిగింది. దీంతో హైదరాబాద్‌లో పెట్రోల్ ధర రూ.110.89, డీజిల్ ధర రూ.98.96కి చేరింది. ఏపీలో పెట్రోల్‌పై రూ.3.29, డీజిల్‌పై రూ.3.14 పెరిగింది. ఇక ముంబైలో పెట్రోల్ ధర రూ.106.68, డీజిల్ ధర రూ.95.13కి చేరింది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.10.3.67, డీజిల్ ధర రూ.95.25కి పెరిగింది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదల కారణంగా ఆయిల్ కంపెనీలపై భారం పడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కానీ ప్రధాని మోదీ పొదుపు మంత్రం పాటించాలని చెప్పిన రెండు మూడు రోజుల్లోనే ఈ ధరలు పెరగడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు ఇంధన ధరల పెంపుతో రవాణా ఖర్చులు పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. తద్వారా నిత్యవసర వస్తువుల ధరలు, ప్రయాణచార్జీలు తదితర రంగాలపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# బంగారాన్ని మించిన క్రేజ్..
# ప్రపంచాన్ని కదిలిస్తున్న ఈ లోహం ధరలు ఆకాశానికి!




గ్లోబల్ కమొడిటీ మార్కెట్‌లో ఉక్కు (స్టీల్) పరిశ్రమ మళ్లీ ఊపందుకుంది. అంతర్జాతీయంగా డిమాండ్ పెరగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఉక్కు ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గ్లోబల్ మార్కెట్ విశ్లేషణల ప్రకారం, ఈ ధరల పెరుగుదల ధోరణిలో బ్రెజిల్ అగ్రగామిగా నిలవగా, మరోవైపు ఉక్కు ఉత్పత్తిలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా భారతదేశం రికార్డు సృష్టిస్తోంది.ధరల పెరుగుదలకు కారణాలు అనేకం ఉన్నాయి. పూర్తి వివరాల్లోకి వెళితే.. బంగారాన్ని మించిన క్రేజ్.. ప్రపంచాన్ని కదిలిస్తున్న ఈ లోహం ధరలు ఆకాశానికి!ప్రపంచవ్యాప్తంగా ఉక్కు (స్టీల్) ధరలు క్రమంగా పుంజుకుంటున్నాయి. ప్రపంచ మార్కెట్‌లో బ్రెజిల్ ఈ ధరల పెరుగుదలకు నాయకత్వం వహిస్తుండగా, ఉక్కు ఉత్పత్తిలో భారతదేశం అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా అవతరించింది. అంతర్జాతీయంగా మౌలిక వసతుల కల్పన, పారిశ్రామిక డిమాండ్ పెరగడం వల్ల ఉక్కు ధరలలో ఈ సానుకూల మార్పు కనిపిస్తోంది. గ్లోబల్ రేటింగ్‌ల ప్రకారం, భారతదేశంలో అంతర్గత డిమాండ్, ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కారణంగా దేశీయ ఉక్కు రంగం భారీ వృద్ధిని నమోదు చేస్తోంది. ప్రపంచ సరఫరా గొలుసులో వస్తున్న మార్పుల వల్ల రాబోయే రోజుల్లో ఉక్కు పరిశ్రమ మరింత బలోపేతం కానుంది ప్రపంచవ్యాప్తంగా మౌలిక సదుపాయాల (×అటతీుర్‌తీబవ్‌బతీవ) అభివృద్ధి పనులు వేగవంతం కావడం, ఆటోమొబైల్, నిర్మాణ రంగాల నుండి డిమాండ్ పెరగడం ఉక్కు ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా మారాయి. బ్రెజిల్ వంటి దేశాలు తమ ఎగుమతులపై, అంతర్గత మార్కెట్‌పై పట్టు సాధిస్తూ ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ముడి పదార్థాల లభ్యతలో వస్తున్న మార్పులు కూడా అంతర్జాతీయంగా ధరల సవరణకు దారితీశాయి.

### భారతదేశం అద్భుత ప్రగతి:

ప్రస్తుతం ప్రపంచ ఉక్కు రంగంలో భారతదేశం ఒక ప్రధాన శక్తిగా ఎదుగుతోంది. దేశీయంగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, బడ్జెట్ కేటాయింపులు, గృహ నిర్మాణ రంగానికి ఉన్న డిమాండ్ కారణంగా భారత ఉక్కు కంపెనీలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని భారీగా పెంచుతున్నాయి. ప్రపంచంలోని ఇతర ప్రధాన ఉక్కు ఉత్పత్తి దేశాలతో పోలిస్తే, భారతదేశ వృద్ధి రేటు అత్యధికంగా నమోదు కావడం గమనార్హం.

### భవిష్యత్తు అంచనాలు:

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వస్తున్న మార్పులు, చైనా వంటి దేశాల ఉత్పత్తి వ్యూహాల వల్ల గ్లోబల్ సప్లై చైన్ (సరఫరా గొలుసు) ప్రభావితమవుతోంది. ఈ క్రమంలో నమ్మకమైన భాగస్వామిగా భారతదేశం నుండి అంతర్జాతీయ మార్కెట్‌కు ఉక్కు ఎగుమతులు పెరిగే అవకాశం ఉంది. దేశీయంగా మేక్ ఇన్ ఇండియా ప్లాన్ కింద స్థానిక ఉక్కు రంగానికి లభిస్తున్న ప్రోత్సాహం రాబోయే రోజుల్లో ఈ రంగాన్ని మరింత లాభాల బాట పట్టించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ సానుకూల పరిణామాలు భారత ఆర్థిక వృద్ధికి అదనపు బలాన్ని చేకూరుస్తున్నాయి.

# మండుతున్న ఎండలు పెరుగుతున్న వడదెబ్బలు..
# అనారోగ్యానికి గురైతే బీమా వర్తిస్తుందా?



ప్రస్తుత రోజుల్లో వేసవి కాలం పేరు వింటేనే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఏటా రికార్డు స్థాయిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వడగాలుల కారణంగా జనజీవనం అతలాకుతలమవుతోంది. ఈ వాతావరణ మార్పుల వల్ల వడదెబ్బ బారిన పడే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రజలు ఎంతగా జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ, ఏదో ఒక సందర్భంలో తీవ్ర అనారోగ్యానికి గురవుతూనే ఉన్నారు. ప్రస్తుత రోజుల్లో వేసవి కాలం పేరు వింటేనే ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఏటా రికార్డు స్థాయిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తీవ్రమైన వడగాలుల కారణంగా జనజీవనం అతలాకుతలమవుతోంది. ఈ వాతావరణ మార్పుల వల్ల వడదెబ్బ బారిన పడే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రజలు ఎంతగా జాగ్రత్తలు తీసుకుంటున్నప్పటికీ, ఏదో ఒక సందర్భంలో తీవ్ర అనారోగ్యానికి గురవుతూనే ఉన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో అందరినీ వేధించే ఒకే ఒక్క పెద్ద ప్రశ్న. "ఒకవేళ వడదెబ్బ కారణంగా తీవ్ర అనారోగ్యం పాలై ఆసుపత్రి చేరితే, దానికి చికిత్స ఎలా పొందాలి? మనకున్న ఆరోగ్య బీమా దీనికి ఉపయోగపడుతుందా?" నిపుణుల అభిప్రాయం ప్రకారం, వడగాలుల వల్ల మీరు అనారోగ్యానికి గురైతే ఆరోగ్య బీమా ద్వారా చికిత్స పొందడం ఖచ్చితంగా సాధ్యమే. అయితే, దీనికి కొన్ని ముఖ్యమైన షరతులు, నియమాలు వర్తిస్తాయి. అవేంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

### ఆరోగ్య బీమాతో వడదెబ్బకు చికిత్స సాధ్యమేనా?

మనీ కంట్రోల్ కథనం ప్రకారం, భారతదేశంలోని మెజారిటీ ప్రామాణిక ఆరోగ్య బీమా పాలసీల కింద వడదెబ్బ చికిత్సకు కవరేజ్ లభిస్తుంది. ఒకవేళ వడదెబ్బ తీవ్రత ఎక్కువగా ఉండి, రోగి ఆసుపత్రిలో చేరాల్సి వస్తే.. పాలసీ కింద ఖర్చులను క్లెయిమ్ చేసుకోవచ్చు.

ఆసుపత్రి గది అద్దె
ఐసీయూ ఖర్చులు
డాక్టర్ సంప్రదింపుల ఫీజు
రోగ నిర్ధారణ పరీక్షలు
చికిత్సకు అవసరమైన మందుల ఖర్చులు
పాలసీ నిబంధనలు షరతులు ఏమిటి?

వడదెబ్బకు క్లెయిమ్ పొందాలంటే బీమా కంపెనీలు కొన్ని ప్రాథమిక షరతులను విధిస్తాయి. వాటిని నెరవేర్చినప్పుడే క్లెయిమ్ సులువుగా ఆమోదం పొందువచ్చు.

రోగి కనీసం 24 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్‌గా చేరి చికిత్స పొందాలి.

సదరు రోగి వడదెబ్బ లేదా తీవ్రమైన ఎండ వేడి వల్లే అనారోగ్యానికి గురయ్యాడని నిపుణులైన వైద్యుడు తన నివేదికలో స్పష్టంగా పేర్కొనాలి.

అన్నింటికంటే ముఖ్యంగా, సకాలంలో ప్రీమియం చెల్లించి పాలసీ చురుకుగా ఉండాలి.

ఏ సందర్భాలలో క్లెయిమ్‌లు తిరస్కరించబడవచ్చు?

కొన్ని పొరపాట్లు లేదా పాలసీ నిబంధనల అవగాహన లోపం వల్ల వడదెబ్బ క్లెయిమ్‌లు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉంది.

1. మీరు ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వకుండా, కేవలం అవుట్-పేషెంట్ విభాగంలో సెలైన్ ఎక్కించుకుని లేదా మందులు తీసుకుని ఇంటికి వచ్చేస్తే, ప్రాథమిక పాలసీలలో ఆ ఖర్చు కవర్ కాదు.

2. కొన్ని పాత లేదా పరిమిత కవరేజ్ ఉన్న పాలసీలలో ప్రకృతి వైపరీత్యాలు లేదా వాతావరణ మార్పుల వల్ల వచ్చే కొన్ని అనారోగ్యాలను మినహాయించవచ్చు. పాలసీ తీసుకునేటప్పుడే ఈ విషయాలు సరిచూసుకోవాలి.

3. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే సమయంలో ఇచ్చే బిల్లులు, మెడికల్ రిపోర్టులు, డిశ్చార్జ్ సమ్మరీ పక్కాగా లేకపోయినా క్లెయిమ్ తిరస్కరించబడుతుంది.

# అమెరికా కాస్ట్‌కో స్టోర్లలో భారతీయ మామిడి పండ్ల సందడి..
# కిలో ధర ఎంతో తెలిస్తే నోరెళ్ల బెట్టాల్సిందే..!



భారతీయ మామిడి పండ్ల రారాజు కేసర్ అమెరికా మార్కెట్లలో సందడి చేస్తోంది. భారతీయ కేసర్ మామిడి పండ్లు ఇప్పుడు సియాటిల్‌తో సహా అనేక అమెరికా నగరాల్లో అమ్ముడవుతున్నాయి. ఇవి కాస్ట్‌కో వంటి స్టోర్లలో లభిస్తాయి. నాలుగు మామిడి పండ్ల ప్యాక్ ధర సుమారు వి19.99 ఉంటుంది. ప్రపంచంలోనే మామిడి పండ్లను అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశం భారతదేశం. అమెరికాలో మామిడి పండ్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. అమెరికాలో నివసిస్తున్న భారతీయులకు, ఇది వారి మాతృభూమిని గుర్తు చేస్తుంది. భారతదేశానికి చెందిన నోరూరించే మామిడి పండ్ల రుచి ఇప్పుడు అమెరికా వాసులను మైమరపిస్తోంది. ముఖ్యంగా పశ్చిమ భారతదేశంలోని గుజరాత్ ప్రాంతంలో పండే ప్రసిద్ధ కేసర్ (ఖవయిఖతీ మీఖఅస్త్రశీవం) రకం మామిడి పండ్లు అమెరికాలోని ప్రముఖ హోల్‌సేల్ రిటైల్ నెట్‌వర్క్ కాస్ట్‌కో షెల్ఫ్‌లలో చేరాయి. మే 15 నుండి గ్రేటర్ సీయాటిల్ పరిధిలోని పలు ప్రధాన కాస్ట్‌కో స్టోర్లలో ఇవి అధికారికంగా అమ్మకానికి వచ్చాయి.

### భారత రాయబార కార్యాలయం ప్రత్యేక కృషి:

సీయాటిల్‌లోని భారత కాన్సులేట్ జనరల్ గత ఏడాది కాలంగా భారతీయ పండ్ల ఎగుమతులను ప్రోత్సహించడానికి చేసిన నిరంతర ప్రయత్నాల వల్లే ఇది సాధ్యమైంది. జూలై 2025లో నిర్వహించిన మాంగో డిప్లమసీ ప్రమోషన్ ఈవెంట్‌లో భాగంగా స్థానిక పంపిణీదారులు, వినియోగదారులకు దసహేరి, చౌసా, కేసరి, లంగ్డా వంటి ప్రీమియం రకాలను పరిచయం చేశారు. ఈ ప్రయత్నాల ఫలితంగానే ఇప్పుడు సీయాటిల్, కిర్క్‌లాండ్, ఇసాక్వా, రెడ్‌మండ్, ఉడిన్‌విల్లే, లిన్‌వుడ్ ప్రాంతాల్లోని కాస్ట్‌కో స్టోర్లలో కేసర్ మామిడి పండ్లు సందడి చేస్తున్నాయి. ఇటీవల భగ్వా రకం అనార్ (దానిమ్మ) పండ్ల విజయవంతమైన రవాణా తర్వాత ఈ మామిడి పండ్లు రావడం విశేషం.

### కేసర్ మామిడి ప్రత్యేకత, ధర వివరాలు:

జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ పొందిన కేసర్ మామిడి పండ్లు వాటి ముదురు నారింజ రంగు గుజ్జు, అద్భుతమైన తీపి, సువాసనకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి. ధర విషయానికి వస్తే, ప్రస్తుతం ఈ ప్రీమియం క్వాలిటీ కేసర్ మామిడి పండ్ల 3 కిలోల బాక్స్ ధర ఆన్‌లైన్, ప్రముఖ స్టోర్లలో పన్నులతో కలపకుండా దాదాపు 50 అమెరికన్ డాలర్లుగా (భారతీయ కరెన్సీలో సుమారు రూ.4,150 కి పైగా) ఉంది. కాస్ట్‌కో వంటి హోల్‌సేల్ స్టోర్లలో భారీ పరిమాణంలో లభించడం వల్ల స్థానిక ప్రవాస భారతీయులు (చీ=×ం) తమ స్వదేశీ రుచులను ఆస్వాదించేందుకు ఎగబడుతున్నారు.

నేను ఫిట్‌గా లేకున్నా ఆడాను!..

# నీ బాధేంటో అర్థం కావట్లేదు!



రాజస్థాన్ రాయల్స్ పూర్తిస్థాయి కెప్టెన్‌గా రియాన్ పరాగ్ ఐపీఎల్-2026లో సత్తా చాటాడు. వ్యక్తిగతంగా విమర్శలపాలైనా.. జట్టును ప్లే ఆఫ్స్ చేర్చడంలో సఫలమయ్యాడు. కాగా 'ప్లే ఆఫ్స్'కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో రాజస్తాన్ సమష్టి ప్రదర్శనతో సత్తాచాటిన సంగతి తెలిసిందే. ముంబై ఇండియన్స్‌తో ఆదివారం నాటి పోరులో 30 పరుగుల తేడాతో రాజస్తాన్ గెలుపొందింది. చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ విఫలమైనా... మిగిలిన వాళ్లంతా తలా కొన్ని పరుగులు చేయడంతో రెండొందల మార్క్ దాటింది రాయల్స్. ఆ తర్వాత కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ముంబై బ్యాటర్ల పనిబట్టింది. బ్యాటింగ్‌లో భారీ సిక్స్‌లతో రెచ్చిపోయిన జోఫ్రా ఆర్చర్... బౌలింగ్‌లో కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను రాజస్తాన్ వైపు తిప్పాడు. ఈ నేపథ్యంలో విజయానంతరం రియాన్ పరాగ్ మాట్లాడిన తీరును భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారి విమర్శించాడు.

నేను ఫిట్‌గా లేకున్నా ఆడాను!

ముంబైతో మ్యాచ్ తర్వాత రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. "నేనసలు ఫిట్‌గా లేను. ఈరోజు అసలు ఈ మ్యాచ్ ఆడాల్సింది కాదు. మానసికంగా కఠినమైన స్థితిలో ఉన్నాను. అయితే, జోఫ్రా ఓటమిదికి అడ్డుగోడలా నిలిచి.. మా విజయానికి బాటలు వేశాడు. జడ్డూ భాయ్ (రవీంద్ర జడేజా) కూడా ఫిట్‌నెస్ సమస్యల వల్ల బాధపడుతున్నాడు. అందుకే ఈ మ్యాచ్‌లో బౌలింగ్‌కు మాత్రమే పరిమితమయ్యాడు త్వరలోనే ఫిట్‌గా మారి తిరిగి వస్తాడు" అని తెలిపాడు.

నీ బాధేంటో అర్థం కావట్లేదు!

ఈ వ్యాఖ్యలపై కామెంటేటర్ మనోజ్ తివారి స్పందించాడు. "రియాన్ పరాగ్ అసలు ఏం చెప్పడానికి ప్రయత్నిస్తున్నాడో నాకసలు అర్థం కాలేదు. గాయపడినా.. మానసికంగా సిద్ధంగా లేకపోయినా ఆడానని చెబుతున్నాడు. వర్క్‌లోడ్ కారణంగా రవీంద్ర జడేజాకు విశ్రాంతినిచ్చినట్లు తెలిపాడు.

కెప్టెన్‌గా రియాన్ సంతోషించాలి

కానీ ఫీల్డింగ్ కోచ్ మాత్రం ఇందుకు భిన్నంగా మాట్లాడాడు. అంతా గందరగోళంగా ఉంది. జట్టు ప్లే ఆఫ్స్ చేరినందుకు కెప్టెన్‌గా రియాన్ సంతోషించాలి. అంతేగానీ ఇలాంటి సమయంలో పొంతనలేని స్టేట్‌మెంట్ల ద్వారా అందరినీ కన్‌ఫ్యూజ్ చేయడం సరికాదు" అని మనోజ్ తివారి పేర్కొన్నాడు.

కాగా వ్యక్తిగతంగా రియాన్ పరాగ్‌పై విమర్శలేమీ కొత్తకాదు. ఈ సీజన్‌లో ఇప్పటికే చట్టవిరుద్ధంగా 'వేపింగ్' (ఇ- సిగరెట్) చేసి దొరికిపోయిన ఈ అసోం ఆల్‌రౌండర్‌కు బీసీసీఐ జరిమానా వేసింది. కాగా ముంబైతో మ్యాచ్‌లో రియాన్ 8 బంతుల్లో కేవలం 14 పరుగులు చేశాడు. ఇదిలా ఉంటే.. ముల్లన్‌పూర్‌లో బుధవారం జరగనున్న ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో రాజస్తాన్ రాయల్స్ అమీతుమీ తేల్చుకోనుంది. అంతకుముందు తొలి క్వాలిఫయర్‌లో మంగళవారం గుజరాత్‌తో బెంగళూరు తలపడనుంది.

# మెస్సీకి గాయం.. ఫిఫా ప్రపంచకప్‌కు దూరం!



మరో పదిహేను రోజుల్లో సాకర్ సంగ్రామం (ఫిఫా వరల్డ్‌కప్-2026) మొదలవనున్న నేపథ్యంలో అర్జెంటీనాకు షాక్ తగిలేలా ఉంది. ఆ జట్టు స్టార్ ఆటగాడు లియోనల్ మెస్సీ గాయం బారీన పడ్డాడు. ప్రస్తుతం ఇంటర్ మియామి క్లబ్ తరఫున ఆడుతున్న మెస్సీ మేజర్ సాకర్ లీగ్‌లో బిజీగా గడుపుతున్నాడు. ఆదివారం రాత్రి ఫిలడెల్ఫియా యూనియన్‌తో ఇంటర్ మియామి తలపడింది. మ్యాచ్‌లో 73వ నిమిషంలో సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన మెస్సీ బంతిని కొట్టే క్రమంలో ఎడమ కాలికి గాయమైంది. అయితే మైదానం వీడే సమయంలో నార్మల్‌గానే కనిపించినప్పటికీ, డగౌట్‌లో కూర్చున్న సమయంలో తీవ్ర ఇబ్బందిగా మెస్సీ కనిపించాడు. మెస్సీ గాయంతో బాధపడుతున్నాడని, గాయం తీవ్రత కాస్త ఎక్కువగానే ఉందని ఇంటర్ మియామి కోచ్ గులెరెమో హొయెస్ పేర్కొన్నాడు. దమరో 15 రోజుల్లో ఫిఫా ప్రపంచకప్ మొదలుకానున్న నేపథ్యంలో మెస్సీ సాకర్ సంగ్రామంలో ఆడుతాడా లేదా అనేది అనుమానంగా మారింది. మెస్సీ గాయంపై అర్జెంటీనా ఫుట్‌బాల్ జట్టు స్పందించనప్పటికీ, అతడి గాయంపై ఆందోళనతోనే ఉన్నట్లు తెలుస్తోంది. జూన్ 11న మొదలుకానున్న ఫిఫా ప్రపంచకప్‌కు అమెరికా, మెక్సికో, కెనడాలు సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. గ్రూప్ జెలో ఉన్న అర్జెంటీనా తమ తొలి మ్యాచ్‌ను జూన్ 17న అల్జీరియాతో ఆడనుంది. అర్జెంటీనాతో పాటు అల్జీరియా, ఆస్ట్రియా, జోర్డాన్‌లు గ్రూప్-జెలో ఉన్నాయి. ఇక ఫిలడెల్ఫియాతో జరిగిన మ్యాచ్‌లో ఇంటర్ మియామి 0-6తో విజయాన్ని అందుకుంది.

# ఫ్రెంచ్ ఓపెన్‌లో నెల్లూరు కుర్రాడి సంచలనం- స్టార్ ప్లేయర్‌కు షాక్- ఎవరీ నిశేష్ బసవరెడ్డి?

### ఫ్రెంచ్ ఓపెన్‌లో తెలుగు మూలాలున్న కుర్రాడు - కెరీర్‌లోనే అతిపెద్ద గెలుపును అందుకున్న 21 ఏళ్ల కుర్రాడు



టెన్నిస్ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్ ఫ్రెంచ్ ఓపెన్ 2026 ఆదివారం రోజున ఫ్రాన్స్‌లో ఎంతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. మొదటి రోజు ఆటలోనే టెన్నిస్ ఫ్యాన్స్ ఎవరూ ఊహించని ఒక అద్భుతం మైదానంలో హైలెట్ అయ్యింది. ప్రపంచ స్థాయి స్టార్ ప్లేయర్లు సైతం క్లే కోర్టుపై ఆడటానికి తడబడే చోట, తెలుగు మూలాలున్న యువ ఆటగాడు పారిస్ గడ్డపై సరికొత్త రికార్డ్ సృష్టించాడు. కోర్టు సుజానే లెంగ్లెన్‌లో జరిగిన ఈ హోరాహోరీ పోరులో ఆ యువకుడు చూపించిన తెగింపు టెన్నిస్ దిగ్గజాలను సైతం ఆశ్చర్యపరిచాయి. క్రీడా ప్రపంచం మొత్తం ఇప్పుడు ఆ 21 ఏళ్ల కుర్రాడి వైపే చూస్తోంది. అసలు టోర్నీలోనే అతిపెద్ద విజయంతో అందరినీ ఆకట్టుకున్న ఆ తెలుగు ఆటగాడు ఎవరు? అతని వెనుక ఉన్న ఆసక్తికరమైన కథ ఏంటో ఇప్పుడు చూద్దాం.

టేలర్ ఫ్రిట్జ్‌కు షాక్

వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా అమెరికా తరఫున ఫ్రెంచ్ ఓపెన్ మెయిన్ డ్రాలోకి అడుగు పెట్టిన 21 ఏళ్ల భారత సంతతి ఆటగాడు నిశేష్ బసవరెడ్డి మొదటి రౌండ్‌లోనే సంచలనం సృష్టించాడు. ప్రపంచ ఏడో సీడ్, మరో అమెరికా స్టార్ ప్లేయర్ టేలర్ ఫ్రిట్జ్‌ను 7-6(5), 7-6(5), 6-7(9), 6-1 తేడాతో ఓడించి టోర్నీ నుంచి పంపించేశాడు. మూడు గంటలకు పైగా సాగిన ఈ మ్యాచ్‌లో ప్రపంచ 148వ ర్యాంకర్ అయిన నిశేష్ ఎక్కడా ఒత్తిడికి లోనవ్వకుండా ఆడాడు. గాయం తర్వాత పునరాగమనం చేసిన ఫ్రిట్జ్‌కు నిశేష్ తన అద్భుతమైన డ్రాప్ షాట్స్‌తో చుక్కలు చూపించాడు. మూడో సెట్‌ను ఫ్రిట్జ్ కష్టపడి గెల్చుకున్నా, నాలుగో సెట్‌లో నిశేష్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 6-1తో మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు.

ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరుతో అనుబంధం

నిశేష్ బసవరెడ్డి అమెరికా తరపున ఆడుతున్నప్పటికీ అతని మూలాలు మాత్రం మన ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నాయి. నిశేష్ తల్లిదండ్రులు సాయి ప్రసన్న, మురళీకృష్ణ బసవరెడ్డిలు ఏపీలోని నెల్లూరు నగరానికి చెందినవారు. వాళ్లు 1999లోనే అమెరికాకు వలస వెళ్లారు. ఆ తర్వాత 2005లో కాలిఫోర్నియాలోని న్యూపోర్ట్ బీచ్‌లో నిశేష్ జన్మించాడు. ఉద్యోగ రీత్యా వాళ్ల ఫ్యామిలీ ఇన్సియానాలో స్థిరపడింది. నిశేష్ తండ్రికి టెన్నిస్ అంటే ఎంతో ఇష్టం ఉండటంతో తన ఇద్దరు కొడుకులను చిన్నప్పుడే కోర్టులోకి తీసుకువెళ్లారు. అలా అన్న నిశాంత్‌తో కలిసి టెన్నిస్ రాకెట్ పట్టిన నిశేష్, జూనియర్ లెవెల్‌లోనే తన ప్రతిభతో అమెరికా టెన్నిస్ వర్గాలను ఆకర్షించాడు.

గాయాలను జయించి

నిశేష్ బసవరెడ్డి టెన్నిస్ ప్రయాణం అంత సులభంగా ఏమీ సాగలేదు. చిన్న వయసులోనే అతను ఫిట్‌నెస్ సమస్యలను ఎదుర్కొన్నాడు. 2016లో ఒకసారి, మళ్లీ 2018లో మరోసారి మోకాలికి ఆపరేషన్లు జరిగాయి. ఈ సర్జరీల వల్ల అతని కెరీర్ కొంతకాలం పాటు సందిగ్ధంలో సాగింది. అయినా సరే పట్టుదలతో మళ్లీ ఫిట్‌నెస్ సాధించి జూనియర్ టెన్నిస్‌లో వరల్డ్ నెంబర్ 3 ర్యాంకుకు చేరుకున్నాడు. కోచ్ బ్రయాన్ స్మిత్ దగ్గర శిక్షణ పొందిన నిశేష్‌కు భారత టెన్నిస్ దిగ్గజం రాజీవ్ రామ్ ఎంతో గైడెన్స్ ఇచ్చారు. ఆ కష్టానికి ప్రతిఫలంగానే 2022లో జరిగిన జూనియర్ యూఎస్ ఓపెన్ బాయ్స్ డబుల్స్ టైటిల్‌ను నిశేష్ సొంతం చేసుకున్నాడు.

స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి

ప్రొఫెషనల్ టెన్నిస్‌లోకి పూర్తి స్థాయిలో రాకముందు నిశేష్ బసవరెడ్డి అమెరికాలోని ప్రసిద్ధ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో రెండు సంవత్సరాలు చదువుకున్నాడు. అక్కడ కాలేజ్ టెన్నిస్‌లో ఎన్నో ముఖ్యమైన మ్యాచ్‌లు ఆడి తన యూనివర్సిటీకి విజయాలు అందించాడు. 2024 సీజన్ నిశేష్ కెరీర్‌లో ఒక పెద్ద టర్నింగ్ పాయింట్ అని చెప్పవచ్చు. ఆ ఏడాది టిబురాన్, ప్యూర్టో వల్లార్టాలలో జరిగిన ఛాలెంజర్ టైటిళ్లను గెలుచుకోవడమే కాకుండా, మరో నాలుగు టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచాడు. జెద్దాలో జరిగిన నెక్స్ట్ జనరేషన్ ఏటీపీ ఫైనల్స్‌కు క్వాలిఫై అయిన తర్వాత, తాను చదువును పక్కన పెట్టి పూర్తి స్థాయి ప్రొఫెషనల్ ప్లేయర్‌గా మారుతున్నట్లు నిశేష్ ప్రకటించాడు.

ర్యాంకింగ్స్‌లో జెట్ స్పీడ్ దూకుడు

2024 ప్రారంభంలో 457వ ర్యాంకులో ఉన్న నిశేష్, తన అద్భుత ప్రదర్శనలతో ఆ ఏడాది ముగిసేసరికి 138వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఆ ఫామ్‌ను 2025లోనూ కొనసాగించాడు. ఆక్లాండ్‌లో జరిగిన ఏటీపీ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ టాబిలోను ఓడించి సెమీఫైనల్‌కు చేరాడు. ఆ తర్వాత 2025 ఆస్ట్రేలియన్ ఓపెన్ ద్వారా గ్రాండ్ స్లామ్‌లోకి అడుగు పెట్టి, మొదటి రౌండ్‌లోనే లెజెండ్ నోవాక్ జోకోవిచ్‌తో తలపడ్డాడు. ఆ మ్యాచ్‌లో జోకోవిచ్‌పై మొదటి సెట్ గెలిచి టెన్నిస్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. ఆ ధైర్యమే 2025 జూన్ నాటికి అతన్ని టాప్ 100 ర్యాంకింగ్స్‌లోకి తీసుకెళ్లింది. యూఎస్ ఓపెన్ మెయిన్ డ్రాలోనూ నిశేష్ తన సత్తా చాటాడు. అమెరికా టెన్నిస్ అసోసియేషన్ నిర్వహించిన వైల్డ్ కార్డ్ ఛాలెంజ్‌లో గెలవడం ద్వారా నిశేష్‌కు ఈ ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడే అవకాశం దక్కింది. వచ్చిన అవకాశాన్ని వాడుకుంటూ మొదటి మ్యాచ్‌లోనే టేలర్ ఫ్రిట్జ్ లాంటి టాప్ 10 ప్లేయర్‌ను ఓడించి చరిత్ర సృష్టించాడు. ఈ గెలుపుతో నిశేష్ ర్యాంకింగ్స్‌లో మరింత ముందుకు వెళ్లడం ఖాయం. రెండో రౌండ్‌లో అతను అలెగ్జాండర్ షెవ్‌చెంకో లేదా అలెక్స్ మైఖెల్సన్‌తో తలపడనున్నాడు.

# ఐపీఎల్ హిస్టరీలోనే మోస్ట్ డేంజరస్ ఆరెంజ్ క్యాప్ వార్.. ఈసారి కింగ్ ఎవరవుతారో మరి ?




ఐపీఎల్ 2026 లీగ్ దశ ముగిసేసరికి ఆరెంజ్ క్యాప్ రేసు ఆసక్తికరంగా మారింది. కేఎల్ రాహుల్ టాప్ 4 లోకి దూసుకురాగా, సాయి సుదర్శన్ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్నాడు. ఆదివారం నాటి ప్రదర్శనలతో ఈ లిస్టులో టాప్-10 పొజిషన్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో అదిరిపోయే ఆదివారం ముగిసింది. ఒకే రోజు జరిగిన రెండు ఉత్కంఠభరిత మ్యాచుల్లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ముంబై ఇండియన్స్‌ను 30 పరుగుల తేడాతో ఓడించగా, మరో మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ కేకేఆర్‌పై 40 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ రెండు కీలక మ్యాచ్‌లు ముగియడంతో ఐపీఎల్ 2026 లీగ్ దశకు అధికారికంగా తెరపడింది. మొత్తం 70 లీగ్ మ్యాచ్‌లు కంప్లీట్ కావడంతో ఇప్పుడు అందరి దృష్టి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లకు ఇచ్చే ఆరెంజ్ క్యాప్ రేసుపై పడింది. ఆదివారం నాటి ప్రదర్శనలతో ఈ లిస్టులో టాప్-10 పొజిషన్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడిన కేఎల్ రాహుల్ కేకేఆర్‌పై ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 30 బంతుల్లోనే 5 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 200 స్ట్రైక్ రేట్‌తో 60 పరుగులు సాధించాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌తో ఆరెంజ్ క్యాప్ రేసులో రాహుల్ ఒక్కసారిగా పైకి దూసుకొచ్చాడు. అయితే మరో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. 6 బంతులు ఎదుర్కొని కేవలం 4 పరుగులు మాత్రమే చేసి అవుటయ్యాడు. దీనివల్ల ఆరెంజ్ క్యాప్ లిస్టులో వైభవ్ సూర్యవంశీని వెనక్కి నెట్టి కేఎల్ రాహుల్ నాలుగో స్థానానికి చేరుకోగా, వైభవ్ ఐదో స్థానానికి పడిపోయాడు. దురదృష్టవశాత్తూ రాహుల్ టీమ్ ప్లేఆఫ్స్ రేసు నుంచి ముందే తప్పుకోవడంతో అతని ఐపీఎల్ 2026 ప్రయాణం ఇక్కడితోనే ఎండ్ అయిపోయింది. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ లీడర్‌బోర్డులో గుజరాత్ టైటాన్స్ స్టార్ ప్లేయర్ సాయి సుదర్శన్ టాప్‌లో దూసుకుపోతున్నాడు. అతను 14 మ్యాచ్‌లలో 49.08 సగటుతో, దాదాపు 158 స్ట్రైక్ రేట్‌తో ఏకంగా 638 పరుగులు చేసి మొదటి స్థానంలో ఉన్నాడు. అతని వెనుకే గుజరాత్ కెప్టెన్ శుభమన్ గిల్ 13 ఇన్నింగ్స్‌ల్లో 616 పరుగులతో రెండో స్థానంలో గట్టి పోటీ ఇస్తున్నాడు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసెన్ 14 మ్యాచ్‌ల్లో 50.50 సూపర్ యావరేజ్‌తో 606 పరుగులు చేసి మూడో స్థానంలో ఉన్నాడు. కేఎల్ రాహుల్ 593 పరుగులతో నాల్గో స్థానంలో, వైభవ్ సూర్యవంశీ 583 పరుగులతో ఐదో స్థానంలో లీగ్ స్టేజ్‌ను ఫినిష్ చేశారు. ఇందులో వైభవ్ ఏకంగా 53 సిక్సర్లు కొట్టి అత్యధిక సిక్సర్ల వీరుడిగా నిలవడం విశేషం. ఇక టాప్-10 లోని మిగతా స్థానాల విషయానికి వస్తే.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ ఇషాన్ కిషన్ 14 మ్యాచ్‌ల్లో 569 పరుగులతో ఆరో స్థానంలో ఉన్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ 13 ఇన్నింగ్స్‌ల్లో 563 పరుగులతో ఏడో స్థానంలో నిలిచాడు. హైదరాబాద్ మరో ఓపెనర్ అభిషేక్ శర్మ సైతం 14 ఇన్నింగ్స్‌ల్లో 206 భారీ స్ట్రైక్ రేట్‌తో 563 పరుగులు చేసి ఎనిమిదో స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రన్ మెషిన్ విరాట్ కోహ్లీ 14 మ్యాచ్‌ల్లో 50.64 సగటుతో 557 పరుగులు చేసి తొమ్మిదో స్థానంలో ఉండగా, పంజాబ్ కింగ్స్ బ్యాటర్ ప్రభ్‌సిమ్రాన్ సింగ్ 13 ఇన్నింగ్స్‌ల్లో 510 పరుగులతో పదో స్థానంలో నిలిచాడు. ఇప్పటివరకు 70 లీగ్ మ్యాచ్‌లు పూర్తి కాగా.. ఇక కేవలం ప్లేఆఫ్స్ లో మూడు మ్యాచ్‌లు, ఆ తర్వాత గ్రాండ్ ఫైనల్ మాత్రమే మిగిలి ఉన్నాయి. కేఎల్ రాహుల్, మిచెల్ మార్ష్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్ జట్లు ప్లేఆఫ్స్ చేరనందున వారి పరుగుల వేట ఇక్కడితో ఆగిపోయింది. కాబట్టి ఇప్పుడు అసలైన ఆరెంజ్ క్యాప్ రేసు సాయి సుదర్శన్, శుభమన్ గిల్, హెన్రిచ్ క్లాసెన్, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, విరాట్ కోహ్లీల మధ్యే ఉండబోతోంది. రాబోయే నాకౌట్ మ్యాచ్‌ల్లో ఎవరైతే భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతారో, వారే ఈ సీజన్ ఆరెంజ్ క్యాప్ విజేతగా నిలిచే అవకాశం ఉంది.

# ముంబయి ఫ్లాప్ షో- హార్దిక్‌పై పోలార్డ్ షాకింగ్ కామెంట్స్- వచ్చే సీజన్ కెప్టెన్సీ మార్పుపై ఏమన్నాడంటే?

### ఐపీఎల్ 2026 సీజన్‌లో 9వ స్థానంతో సరిపెట్టుకున్న ముంబయి ఇండియన్స్- హార్దిక్ పాండ్యకు అన్ని అవకాశాలు ఇచ్చినా ఫెయిల్ అయ్యాడన్న పోలార్డ్



ఐపీఎల్ చరిత్రలో అత్యంత బలమైన జట్లలో ఒకటైన ముంబయి ఇండియన్స్ పరిస్థితి ఈ ఏడాది మరీ ఘోరంగా తయారైంది. హార్దిక్ పాండ్య నాయకత్వంలో ముంబయి టీమ్ ఈ సీజన్‌లో ఘోర ప్రదర్శన చేసింది. ఆదివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన లీగ్ చివరి మ్యాచ్‌లోనూ ముంబయి ఓడింది. దీంతో ఈ సీజన్ లో తొమ్మిదో స్థానంతో ముంబయి ప్రయాణం ముగిసింది. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ముంబయి బ్యాటింగ్ కోచ్ కీరన్ పోలార్డ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారాయి. కెప్టెన్ హార్దిక్ పాండ్య భవిష్యత్తుపై ఎవరూ ఊహించని విధంగా మాట్లాడారు. అసలు ముంబయి పతనంపై పోలార్డ్ ఏమన్నారు? హార్దిక్ కెప్టెన్సీపై చేసిన ఆ ఘాటు వ్యాఖ్యల వెనుక ఉన్న నిజాలు ఇప్పుడు చూద్దాం.

అయినా వర్కౌట్ కాలేదు

రాజస్థాన్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత కోచ్ కీరన్ పోలార్డ్ మీడియాతో మాట్లాడుతూ హార్దిక్ పాండ్య కెప్టెన్సీపై పెదవి విరిచారు. "నాయకత్వ పరంగా చూస్తే ఈ సీజన్ హార్దిక్ అనుకున్నట్లుగా సాగలేదు. అలాగే మేనేజ్‌మెంట్ ఆశించిన ఫలితాలు కూడా రాలేదు. కానీ ఒక విషయం మాత్రం నిజం హార్దిక్‌కు ఒక కెప్టెన్‌గా సక్సెస్ అవ్వడానికి, జట్టును ముందుకు నడిపించడానికి మేనేజ్‌మెంట్ తరపున ప్రతి ఒక్కరం అన్ని రకాలుగా ప్రయత్నించి బెస్ట్ సపోర్ట్ ఇచ్చాం" అని పోలార్డ్ స్పష్టం చేశారు. ఎంత సపోర్ట్ ఉన్నా మైదానంలో ఆశించిన ఫలితాలు రాబట్టడంలో హార్దిక్ పూర్తిగా ఫెయిల్ అయ్యాడని పోలార్డ్ మాటలను బట్టి క్లియర్‌గా అర్థమవుతోంది.

ఎవరినీ బ్లేమ్ చేయలేం

జట్టు దారుణమైన ప్రదర్శన చేసినప్పటికీ ఎవరినో ఒకరిని వేలెత్తి చూపించడం కరెక్ట్ కాదని పోలార్డ్ అభిప్రాయపడ్డారు. "ఇక్కడ కూర్చుని ఎవరినో ఒకరిని తప్పుబడుతూ వేళ్లు చూపించలేము. మ్యాచ్‌లు ఓడిపోయినప్పుడు ఒక జట్టుగా అందరం కలిసి ఆ బాధ్యతను తీసుకోవాల్సి ఉంటుంది. ఆటలో గెలుపోటములు సహజమే, కాబట్టి కొన్ని విషయాలను నేను ప్రశ్నించను. హార్దిక్ కూడా తన వంతు ప్రయత్నం చేశాడు, మేమంతా ట్రై చేశాం కానీ ఈసారి మాకు ఏదీ కలిసి రాలేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గాయాలను మాన్పుకుంటూ రాబోయే 12 నెలల్లో మరింత బలంగా తిరిగి రావడం పైనే ఫోకస్ పెడతాం" అని పోలార్డ్ చెప్పారు.

ప్లేయర్‌గానూ డిస్సప్పాయింట్ చేసిన హార్దిక్ పాండ్య

ఈ సీజన్‌లో హార్దిక్ పాండ్య కేవలం ఒక కెప్టెన్‌గానే కాకుండా ఒక ఆటగాడిగా కూడా దారుణంగా విఫలమయ్యాడు. అటు బ్యాట్‌తోనూ, ఇటు బౌల్‌తోనూ జట్టుకు ఏమాత్రం ఉపయోగపడలేకపోయాడు. ముంబయి ఫ్యాన్స్ కూడా హార్దిక్ ఆట తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గత 2025 సీజన్‌లో మూడో స్థానంలో నిలిచిన ముంబయి జట్టు, ఈసారి మాత్రం 9వ స్థానానికే పరిమితం అవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఒక ఛాంపియన్ జట్టు ఈ స్థాయిలో అట్టడుగున నిలవడానికి హార్దిక్ తీసుకున్న కొన్ని తప్పుడు నిర్ణయాలే కారణమని మాజీ ప్లేయర్స్ కూడా విమర్శిస్తున్నారు.

బుమ్రాకు రెస్ట్ ఇవ్వడంపై పోలార్డ్ క్లారిటీ

రాజస్థాన్‌తో జరిగిన ఆఖరి మ్యాచ్‌లో ముంబయి కీలక బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇవ్వడంపై వస్తున్న విమర్శలకు పోలార్డ్ సమాధానం ఇచ్చారు. "బుమ్రా మైదానంలో ఎప్పుడూ ప్రాణం పెట్టి ఆడుతుంటాడు. అయితే ఈ మ్యాచ్‌లో గెలిచి రెండు పాయింట్లు వస్తే మాత్రం మాకు వచ్చే లాభం ఏంటి? ఎలాగో మేము ప్లే ఆఫ్స్‌కు క్వాలిఫై అవ్వడం లేదు. పైగా బుమ్రా భారత క్రికెట్‌కు ఒక విలువైన ఆస్తి. కొన్నిసార్లు స్మార్ట్‌గా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. మా దగ్గర బెంచ్ స్ట్రెంగ్త్ ఉంది, యువ ఆటగాళ్లను పరీక్షించడానికి ఇదొక మంచి అవకాశం అని భావించాం, అందులో తప్పు లేదు" అని పోలార్డ్ సమర్థించుకున్నారు.

ఆవేశంలో నిర్ణయాలు తీసుకోం

వచ్చే సీజన్‌లో ముంబయి ఇండియన్స్ జట్టులో భారీ మార్పులు ఉంటాయనే విషయాన్ని పోలార్డ్ ఒప్పుకున్నారు. అయితే ఎలాంటి తొందరపాటు నిర్ణయాలు ఉండవని క్లారిటీ ఇచ్చారు. "జట్టులో సీనియర్ ప్లేయర్స్ ఎక్కువ మంది ఉన్నారు, కాబట్టి టీమ్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయాలా అనే దానికి ఇది సరైన సమయం కాదు. ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకున్నా అది ఎమోషనల్‌గా ఉంటుంది. మేనేజ్‌మెంట్‌లోని ప్రతి ఒక్కరికి కొంత సమయం, స్పేస్ కావాలి. అందరం ప్రశాంతంగా కూర్చుని అసలు తప్పు ఎక్కడ జరిగిందో ఆలోచిస్తాం. అప్పుడే మంచి నిర్ణయాలు తీసుకోగలం, అంతే తప్ప ఇప్పుడే ఏదో ఒకటి మాట్లాడటం కరెక్ట్ కాదు" అని పోలార్డ్ తెలిపారు. ముంబయి ఇండియన్స్‌కు ఈ సీజన్‌లో తాము ఆడిన ఆటకే తగిన స్థానం దక్కిందని పోలార్డ్ నిర్మొహమాటంగా చెప్పారు. "ఈ టోర్నీ అంతటా మేము ఎక్కడా నిలకడగా రాణించలేదు. వరుస విజయాలు సాధించడంలో, వచ్చిన అవకాశాలను వాడుకోవడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యాం. మేము ఆడిన క్రికెట్‌కు పాయింట్ల పట్టికలో ఈ తొమ్మిదో స్థానమే కరెక్ట్" అని పొలార్డ్ ఒప్పుకున్నారు. వచ్చే ఏడాది మెగా వేలం ఉన్న నేపథ్యంలో హార్దిక్ పాండ్యాను ముంబయి జట్టు కెప్టెన్‌గా కొనసాగిస్తుందా లేదా అనేది ఇప్పుడు పెద్ద సస్పెన్స్‌గా మారింది. పోలార్డ్ మాటలను బట్టి చూస్తుంటే హార్దిక్‌పై ముంబయి మేనేజ్‌మెంట్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు అర్థమవుతుంది.

హార్దిక్‌కు అన్నీ ఇచ్చాము..

# పూర్తిగా నిరాశపరిచాడు: ముంబై కోచ్



ఐపీఎల్-2026 సీజన్‌ను ముంబై ఇండియన్స్ పరాజయంతో ముగించింది. రాజస్తాన్ రాయల్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో 30 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తద్వారా ఈ సీజన్‌లో పద్నాలుగింట కేవలం పది పరాజయాలతో.. పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది.

హార్దిక్‌పై వేటుకు రంగం సిద్ధం

ఇక ఐపీఎల్ తాజా ఎడిషన్‌లో ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా (ఖుతీఎఱఅ్ౖఖుఅఱఖు) ఇటు సారథిగా.. అటు ఆల్‌రౌండర్‌గా విఫలమయ్యాడు. సీజన్ ఆసాంతం జట్టుతో పాటు అతడి వ్యక్తిగత ప్రదర్శన విమర్శలకు తావిచ్చింది. ఈ నేపథ్యంలో హార్దిక్‌పై వేటు వేసేందుకు జట్టు యాజమాన్యం సిద్ధమైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

హార్దిక్‌కు అన్నీ ఇచ్చాము.. పూర్తిగా నిరాశపరిచాడు

రాజస్తాన్‌తో మ్యాచ్‌లో ఓటమి అనంతరం ముంబై బ్యాటింగ్ కోచ్ కీరన్ పొలార్డ్ చేసిన వ్యాఖ్యలు ఇందుకు బలం చేకూర్చాయి. "నాయకుడిగా, ఆటగాడిగా హార్దిక్ యాజమాన్యం పెట్టుకున్న అంచనాలు అందుకోలేకపోయాడు. కెప్టెన్‌గా, వ్యక్తిగతంగా అతడు మేము ఆశించినట్లు రాణించలేకపోయాడు.అయితే, కెప్టెన్‌గా అతడికి మేము అన్నీ అత్యుత్తమైనవే అందించాము. జట్టు మెరుగైన ప్రదర్శన కోసం అతడికి ఏం కావాలో అవన్నీ సమకూర్చాము. ఒక్కరిపై నింద వేసి తప్పించుకోవాలని ఇక్కడ ఎవరూ అనుకోవడం లేదు. జట్టు సమిష్టి వైఫల్యమే ఇది. కొన్నిసార్లు గెలుస్తాం. మరికొన్ని సార్లు ఓడిపోతాం. హార్దిక్, మేము జట్టు కోసం ఎంతగానో శ్రమించాము. కానీ ఏదీ వర్కౌట్ కాలేదు. మా గాయాలు మాని.. వచ్చే సీజన్‌లో మరింత గొప్పగా తిరిగిరావాలని కోరుకుంటున్నా" అని కీరన్ పొలార్డ్ పేర్కొన్నాడు. అయితే, జట్టులో మార్పుల గురించి ప్రస్తుతం తానేమీ స్పందించలేనని.. అన్నీ ఆలోచించే మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశాడు.

హార్దిక్‌తో పాటు వారిద్దరూ..

కాగా వెన్నునొప్పి కారణంగా నాలుగు మ్యాచ్‌లకు దూరమైన పాండ్యా.. 10 ఇన్నింగ్స్‌లో కలిపి 206 పరుగులు సాధించాడు. ఇక పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్.. ఈ సీజన్‌లో కేవలం నాలుగు వికెట్లు తీయగలిగాడు. హార్దిక్‌తో పాటు ప్రధాన ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా తేలిపోవడం ముంబై ఇండియన్స్‌పై తీవ్ర ప్రభావం చూపింది.

# జీవితంలో ముందుకెళ్లాలంటే అది కూడా ముఖ్యమే!



హీరోయిన్ గా రాణిస్తున్న సారా అలీ ఖాన్ కూడా మానసిక శ్రేయస్సు గురించి తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సైఫ్ అలీ ఖాన్ కూతురు సారా అలీ ఖాన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. "బాలీవుడ్ లో ఉండే ఒత్తిళ్ళ మధ్య మనసుని జాగ్రత్తగా చూసుకోవడం,శరీరాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం అని నేను గ్రహించారు.. ఇప్పటి జనరేషన్ వారి మానసిక శ్రేయస్సు గురించి మాట్లాడడం చాలా సంతోషకరం. కానీ వాళ్ళు ట్రీట్మెంట్ తీసుకోవడా నికి మాత్రం సంకోచిస్తున్నారు.. ఈ అంతరాన్ని తగ్గించడం కోసం మనం శారీరక ఆరోగ్యం గురించి మాట్లాడినట్లు గానే మానసిక శ్రేయస్సు గురించి కూడా మాట్లాడుకోవాలి. మానసిక శ్రేయస్సు గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ఉదాహరణకు విద్య ద్వారా అవగాహన కలిగించే నాయకత్వాన్ని వహించడం చాలా ముఖ్యం. ప్రజా ప్రతినిధులు, కార్యాలయాలు, కుటుంబాలు ఇలాంటి మానసిక చికిత్స గురించి బహిరంగంగా మాట్లాడినప్పుడు వారిలో ఉన్న భయం తొలగించడానికి సహాయపడుతుంది. అయితే సహాయం కోరడం అనేది బలానికి సంకేతమే కానీ బలహీనత కాదు అని తెలుసుకోవాలి. మనం దానిని ఎంతగా బలపరుస్తామో మానసిక ఆరోగ్యానికి అంత దగ్గర అవుతాం.. ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్ బీయింగ్ సర్వే ప్రకారం..55 శాతం మంది ఇండియన్స్ ఇప్పటికీ ట్రీట్మెంట్ అనేది కేవలం బలహీనుల కోసమే అని అనుకుంటున్నారు. ఇక నేను నా వేగాన్ని తగ్గించుకోవాల్సిన అవసరం వచ్చినప్పుడు మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నాను. నాకు మానసిక శ్రేయస్సు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్న క్షణం నుండి నేను వేగాన్ని తగ్గించుకోవాలని, నన్ను నేను చూసుకోవాలని, నా శరీరం పట్ల శ్రద్ధను కలిగి ఉండాలని భావించాను. నిజాయితీగా చెప్పాలంటే.. శరీరాన్ని ఎంత శ్రద్ధగా అయితే చూసుకుంటామో మనసుని కూడా అంతే శ్రద్ధగా చూసుకోవాలి. ఇక దీని గురించి ఎంత ఎక్కువగా మాట్లాడితే అంత ఎక్కువ తెలుసుకుంటాం.. మిమ్మల్ని మీరు ఆరోగ్యంగా చూసుకోవడం కంటే శ్రేయస్సు మరొకటి లేదు అని నేను భావిస్తాను.ఇక గతంలో నేను నా చుట్టూ జరుగుతున్న ప్రతి ఒక్క విషయంలో అయోమయపడేదాన్ని. ఆ సమయంలో ఎక్కువగా అమ్మతో గడిపే దాన్ని. అలాంటి చిన్న చిన్న విషయాలే నా లైఫ్ ని నేను తిరిగి పొందేలా చేశాయి. అందుకే జీవితంలో ముందుకు వెళ్లాలి అంటే శారీరక చికిత్సతో పాటు మానసిక చికిత్స కూడా ముఖ్యమే అని నేను భావిస్తాను " అంటూ సారా అలీ ఖాన్ మానసిక ఆరోగ్యం గురించి తాజా ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది.సారా అలీ ఖాన్ సినిమాల విషయం చూసుకుంటే.. ఈ హీరోయిన్ 2018లో దివంగత నటుడు అయినటువంటి సుశాంత్ సింగ్ రాజ్ పుత్ నటించిన కేదారనాథ్ మూవీతో బాలీవుడ్లోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత సింబా, అత్రంగి రే, కూలి నెంబర్ 1, జర హట్ కే జరా బచ్కే

చాలా మంది సెలబ్రిటీలు ఇండస్ట్రీలో ఉండే మానసిక ఒత్తిళ్ల గురించి అప్పుడప్పుడు పలు ఇంటర్వ్యూలలో బయటపెడుతూ ఉంటారు. అలా తాజాగా బాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్









# నవంబర్ లో నెగ్గేదెవరు?

ఈ ఇయర్ లో సెప్టెంబర్ లో టాలీవుడ్ నుంచి పలు బ్లాక్ బస్టర్ సినిమాలొచ్చాయి. తేజ సజ్జ మిరాయ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కిష్కింధపురి, మౌళి లిటిల్ హార్ట్స్, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజి సినిమాలు బాక్సాఫీస్ ను కళకళలాడించాయి. ఇక అక్టోబర్ విషయానికొస్తే ఈ నెలలో పలు సినిమాలు రిలీజైనప్పటికీ గత నెల లాగా బ్లాక్ బస్టర్లు అందుకుని యునానిమస్ పాజిటివ్ టాక్ ను తెచ్చుకున్న సినిమాలు మాత్రం పెద్దగా లేవు. ఉన్నంతలో డ్యూడ్, కె ర్యాంప్ ఆడియన్స్ ను అలరించాయి. అక్టోబర్ 31న రవితేజ మాస్ జాతరతో అక్టోబర్ పూర్తి కానుంది. మరో వారం రోజుల్లో నవంబర్ నెలలో అడుగు పెట్టబోతున్నాం. సాధారణంగా నవం బర్ నెలలో బాక్సాఫీస్ కాస్త డల్ గానే ఉం టుంది. అందుకే భారీ సినిమాలను నవంబర్ లో రిలీజ్ చేయడానికి మేకర్స్ పెద్దగా ఆసక్తి చూపరు. నవంబర్ తర్వాత వచ్చే డిసెంబర్ లో క్రిస్మస్ సీజన్, ఆ తర్వాత జనవరిలో వచ్చే సంక్రాంతి సీజన్లపై పెద్ద సినిమాల చూపు ఉంటుంది. పెద్ద సినిమాల తాకిడి లేకుండా ఫ్రీ గా ఉంటుంది కాబట్టి పలు చిన్న, మీడియం రేంజ్ సినిమాలు నవంబర్ లో రిలీజై తమ లక్ ను టెస్ట్ చేసుకుంటుంటాయి. ఈ నేపథ్యంలోనే నవంబర్ లో కొన్ని తెలుగు సినిమాలతో పాటూ పలు హిందీ, ఇంగ్లీష్ సినిమాలు కూడా రిలీజ్ కానున్నాయి. మరి నవంబర్ లో ఏ వారం ఏ సినిమాలు రిలీజ్ కానున్నాయో చూద్దాం.

రష్మిక మందన్నా హీరోయిన్ గా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన ది గర్ల్‌ఫ్రెండ్ మూవీ

సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా కలిసి నటించిన జటాధర మూవీ ఇమ్రాన్ హష్మీ, యామీ గౌతమ్ జంటగా నటించిన హక్

ప్రిడేటర్: బ్యాడ్‌లాండ్స్ అనే హాలీవుడ్ సినిమా

దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, రానా ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన కాంతా మూవీ బిందూ చంద్రమౌళి, చాందినీ చౌదరి, తరుణ్ భాస్కర్ లీడ్ రోల్స్ లో నటించిన సంతాన ప్రాప్తిరస్తు అజయ్ దేవగన్, మాధవన్, రకుల్ ప్రీత్ సింగ్ ల దే దే ప్యార్ దే2

ఫర్హాన్ అక్తర్, అమితాబ్ బచ్చన్, రాశీ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించిన 120 బహదూర్ విక్డ్2 అనే ఇంగ్లీష్ సినిమా

నవంబర్ 28న..

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా తెరకెక్కిన ఆంధ్రా కింగ్ తాలూకా ధనుష్, కృతి సనన్ నటించిన తేరే ఇష్క్ మేన్

జూటోపియా2 అనే హాలీవుడ్ మూవీ

అయితే వీటిలో టాలీవుడ్ లో ప్రతీ వారం ఓ క్రేజీ సినిమా ఉంది. ఇప్పటికే ఆయా సినిమాల నుంచి రిలీజైన కంటెంట్ సినిమాలపై అంచనాలను కూడా పెంచాయి.

# ట్రెడిషనల్ లుక్‌లో అనసూయా అందాల ఆభరణం



యాంకర్ గా కెరీర్ మొదలు పెట్టి, ఇప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై కూడా తనదైన ముద్ర వేసుకుంటున్న అనసూయా భరద్వాజ్ ఎప్పటికప్పుడు ఫ్యాషన్ లుక్స్‌తో ఆకట్టు కుంటూనే ఉంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన సిల్క్ చెక్స్ శారీ ఫోటోలు సోషల్ మీడియాలో బజ్ క్రియేట్ చేస్తున్నాయి. నేవీ బ్లూ బ్లౌజ్, రెడ్ అండ్ యెల్లో చెక్స్ కలయికతో కూడిన శారీతో క్లాసీ లుక్‌లో మెరిసిన అనసూయ, ట్రెడిషనల్ జ్యూవెలరీతో మొత్తం లుక్‌ని హైలెట్ చేశారు. ఆమె హేర్ స్టైల్, జువెలరీ, మేకప్ కలిసి ఆమె లుక్స్ కి ప్రత్యేకమైన గ్లామర్ ను తీసుకొచ్చాయి. మూడ్ అన్ స్థాపబుల్ అంటూ ఆమె ఇచ్చిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ని ఆకట్టుకుంది. ఆ ఫోటోలలో కనిపించిన నేచురల్ స్మైల్, పోజ్, అట్టిట్యూడ్ అన్నీ కలిపి ఒక స్టైలిష్ వైబ్‌ను రిఫ్లెక్ట్ చేస్తున్నాయి.కెరీర్ పరంగా చూస్తే, అనసూయ తన జర్నీని టెలివిజన్ యాంకర్‌గా ప్రారంభించింది. "జబర్దస్త్", "ఢీ" వంటి షోలతో బుల్లితెర



ప్రేక్షకుల మన్ననలు పొందింది. తరువాత ఆమె సినిమా రంగంలో అడుగుపెట్టి రంగస్థలం, పుష్ప: ది రైజ్ వంటి సినిమాల్లో ముఖ్యపాత్రలు పోషించి వెర్సటైల్ యాక్ట్రెస్‌గా నిరూపించుకుంది. ఇక ఇప్పుడు ఓటీటీ, సినిమాలు, ఈవెంట్స్ ఎక్కడైనా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. పాజిటివ్ రోల్స్‌తో పాటు గ్రే షేడ్స్‌లోనూ తన నటనతో దృష్టిని ఆకర్షించింది. తన ప్రతి పాత్రను డిఫరెంట్‌గా మలచుకునే అనసూయ, స్క్రీన్‌పై కూడా, స్క్రీన్ వెలుపల కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్‌ను కొనసాగిస్తోంది. మొత్తం మీద ఈ ట్రెడిషనల్ సారీ లుక్‌లో అనసూయ చూపించిన కాన్ఫిడెన్స్, గ్రేస్ సోషల్ మీడియాలో మరలా చర్చనీయాంశమైంది. ఏ లుక్ అయినా తనదైన స్టైల్లో హైలెట్ చేస్తారు అని ఎక్కువమంది పాజిటివ్ గా స్పందిస్తున్నారు.



# నడుము ఒంపులతో గిలిగింతలు పెడుతున్న రాశిఖన్నా!



నటి రాశి ఖన్నా తాజాగా చీరకట్టులో మెరిసి తన అందాలతో కుర్రకారుని కట్టిపడేసింది. ఈ బ్యూటీ తాజాగా తన నెక్స్ట్ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఓ రియాల్టీ షో కోసం చీరకట్టుతో మెరిసింది.. ఊదారంగు చీరలో నడుము అందాలను హైలెట్ చేస్తూ ఈ హీరోయిన్ షేర్ చేసిన ఫోటోలకు అందరూ మంత్ర ముగ్ధులవుతున్నారు.. తాజాగా రాశి ఖన్నా సిద్దు జొన్నలగడ్డతో కలిసి నటిస్తున్న చిత్రం తెలుసు కదా.. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో తాజాగా చిత్ర బృందం మూవీ ప్రమోషన్స్ లో జోరు పెంచింది. అందులో భాగంగా సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇలా పరుపులు కలర్ చీరలో మెరిసింది రాశి ఖన్నా. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా నాగార్జున హోస్టుగా చేస్తున్న ప్రముఖ బుల్లితెర బిగ్గెస్ట్ రియాల్టీ షో బిగ్ బాస్ లోకి వచ్చింది. సిద్దు జొన్నలగడ్డ, రాశి ఖన్నా తో పాటు శ్రీనిధి శెట్టి కూడా వచ్చి సందడి చేశారు. అయితే ఈ సినిమా ప్రమోషన్స్ కోసం బిగ్ బాస్ షోకి వచ్చిన రాశి ఖన్నా పర్పుల్ కలర్ చీరలో అందంగా ముస్తాబై వచ్చి ఈ షోలో సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలిచింది. అంతే కాదు ఈ పర్పుల్ కలర్ చీరలో ఉన్న ఫోటోలను తన ఇంస్టాగ్రామ్ ఖాతాలో కూడా షేర్ చేసింది.అలాగే తెలుసు కదా మూవీ ప్రమోషన్స్ లో భాగంగా అంటూ క్యాప్షన్ కూడా ఇచ్చింది. పర్పుల్ కలర్ లోని చెంకీల చీరలో తళు క్కుమంటూ మెరుస్తోంది. స్లీవ్ లెస్ బ్లౌజ్ తో నడుము అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ప్రస్తుతం ఈ పర్పుల్ కలర్ శారీలోని ఫోటోలు చూసిన కుర్ర కారు ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తూ హాట్ లుక్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అలా రాశి ఖన్నా తన చీరకట్టుతో అందరినీ పడగొట్టింది. రాశిఖన్నా సినిమాల విషయానికి వస్తే.. ఊహలు గుసగుసలాడే సినిమాతో టాలీవుడ్లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ మొదటి సినిమాతోనే ఎంతోమందిని అట్రాక్ట్ చేసింది.ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి తమిళ, హిందీ,మలయాళ భాషల్లో కూడా హీరోయిన్ గా రాణించింది. తెలుగులో హీరోయిన్ గా చివరిగా నాగచైతన్య హీరోగా వచ్చిన థాంక్యూ మూవీలో కనిపించింది. ఆ తర్వాత పలు తమిళ, హిందీ సినిమాల్లో రాణించి.. ఇప్పుడు తెలుసు కదా మూవీతో అక్టోబర్ 17న మన ముందుకు రాబోతుంది. అలాగే పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా నటిస్తుంది. ఈ సినిమాలో శ్రీలీల మెయిన్ హీరోయిన్ కాగా..మరో కీ రోల్ కోసం రాశిఖన్నాని తీసుకున్నారు. ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇక ఈ సినిమాలో తాను నటిస్తున్నట్టు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పవన్ కళ్యాణ్ కు విషెస్ చెబుతూ.. ఆమె సినిమా సెట్ నుండీ ఒక ఫోటో షేర్ చేసింది. ఇంస్టాగ్రామ్ లో షేర్ చేసిన ఈ ఫోటోతో ఈమె ఇందులో నటిస్తోంది అని క్లారిటీ వచ్చిన విషయం తెలిసిందే. అలాగే బాలీవుడ్ లో ఫర్హాన్ అక్తర్ తో కలిసి 120 బహదూర్ మూవీలో కూడా నటిస్తోంది. తమిళంలో



# కళ్లతోనే కవ్విస్తున్న కావ్య థాపర్..

## ఎవ్వరైనా ప్రేమలో పడిపోవాల్సిందే



టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. ఓవర్ నైట్ లోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టు కుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. ఓవర్ నైట్ లోనే స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. కావ్య హీరోయిన్ గా తొలి ఈ మాయ పేరేమిటో. ఈ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ అమ్మడి అందానికి కుర్రకారు ఫిదా అయ్యారు. ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే తో హిట్ అందుకుంది. ఈ డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా లు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ లు చేసింది. బిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం ల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. ల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించింది.

ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా లు చేస్తూ దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టించేలా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది కావ్య. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# ఎన్నాళ్ళు ఈ ఎదురుచూపులు.. ఆఫర్స్ కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్న అను ఇమ్మాన్యుయేల్

అను ఇమ్మా న్యుయేల్.. ఒకప్పుడు ఊపేసింది ఈ అమ్మడు. తెలుగులో ఈ బ్యూటీ చేసింది కొన్ని లే అయినా తన అందంతో కట్టిపడేసింది. , ఈ బ్యూటీ తెలుగు, తమిళం, మలయాళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1997 మార్చి 28న అమెరికాలో జన్మించింది. టెక్సాస్‌లోని డల్లాస్‌లో పెరిగింది.అను ఇమ్మా న్యుయేల్.. ఒకప్పుడు ఊపేసింది ఈ అమ్మడు. తెలుగులో ఈ బ్యూటీ చేసింది కొన్ని లే అయినా తన అందంతో కట్టిపడేసింది. , ఈ బ్యూటీ తెలుగు, తమిళం, మలయాళ చిత్రాలలో నటిస్తుంది. ఆమె 1997 మార్చి 28న అమెరికాలో జన్మించింది. టెక్సాస్‌లోని డల్లాస్‌లో పెరిగింది. అను తండ్రి తంకచన్ ఇమ్మాన్యుయేల్, ఒక ప్రముఖ మలయాళ చిత్ర నిర్మాత. చిన్నతనంలోనే నటనపై ఆసక్తి పెంచుకున్న అను, తన సినీ ప్రస్థానాన్ని బాలనటిగా మొదలుపెట్టింది. అను తొలిసారిగా 2011లో "స్వప్న సంచారి" అనే మలయాళ చిత్రంలో బాలనటిగా కనిపించింది. ఆ తర్వాత, 2016లో "యాక్షన్ హీరో బిజు" అనే మలయాళ చిత్రంతో కథానాయికగా అడుగుపెట్టింది. అదే సంవత్సరంలో తెలుగులో "మజ్ను" చిత్రంలో నాని సరసన నటించి, తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఈ చిత్రంలో ఆమె నటనప్రేక్షకులను మెప్పించింది.తర్వాత ఆమె పవన్ కళ్యాణ్‌తో "అజ్ఞాతవాసి", అల్లు అర్జున్‌తో "నా పేరు సూర్య" వంటి తెలుగు చిత్రాలలో నటించింది, అయితే ఈ చిత్రాలు ఆశించిన విజయం సాధించలేదు. దాంతో తమిళ్ లో అదృష్టాన్ని పరీక్షించుకుంది. తమిళంలో "తుప్పరివాలన్" (2017)తో అరంగేట్రం చేసిన ఈబ్యూటీ, "నమ్మ వీట్టు పిళ్లై" (2019) చిత్రంతో కమర్షియల్ విజయం సాధించింది. ప్రస్తుతం అను చేతిలో పెద్దగా చెప్పుకోదగ్గ లు లేవు. దాంతో సోషల్ మీడియాలోనే ఎక్కువ సమయం గడుపుతుంది ఈ చిన్నది. తాజాగా అను ఇమ్మాన్యుయేల్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తన అందంతో మరోసారి కవ్వించింది ఈ వయ్యారి భామ.



PRINTER,PUBLISHER AND OWNED BY M. A. NAVEEN KUMAR AND PRINTED AT M /S VANAMALI PUBLICATIONS , # 2-5-B , Revenue Ward No :2, Rudrampeta, Anantapur Rural & Mandal, Anantapur -515004, Ananthapuramu District, Andhra Pradesh PUBLISHED AT D. No 1-493 B, INDIRA GANDHI NAGAR , Anantapur -515001, Ananthapuramu District, Andhra Pradesh Editor : M. A .NAVEEN KUMAR Email : kumarmanaveen @gmail.com cell: 8919517176